

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 6 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 18





# హోరా హోరీ పోరు...

జోరుగా మున్సిపల్ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

ఫోటోలు, గుర్తులతో కూడిన గోడ ప్రతులతో ఇంటింట ప్రచారం

వీధుల్లో మైకుల మోత, ర్యాలీల హోరు

కార్యకర్తలకు తోడు ప్రచారంలో స్థానికులు

గెలుపే లక్ష్యంగా ప్రచార కార్యక్రమాలు

సోషల్ మీడియా లోనూ ప్రచార హోరు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్: మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచారం హోరా హోరీగా సాగుతుంది. పోలింగ్ సమీపిస్తుండడంతో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఉదయం , సాయంత్రం వేళల్లో ఇంటింటికి తిరిగి ఓటర్ల ను పలుకరిస్తున్నారు. డప్పు చప్పళ్ళు , రికార్డింగ్స్ , పాటలు, వాయిస్ లతో పోటా పోటీ గా ప్రచారం చేస్తున్నారు. ముఖ్య కూడళ్లు, జన సంచారం ఉన్న చోట్ల ప్రచారానికి వేదికగా మలుచుకుంటున్నారు. అదికార పార్టీ అభ్యర్థులు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రచారాస్త్రంగా వాడుకుంటున్నారు. ప్రతి పక్ష పార్టీ అభ్యర్థులు అధికార పార్టీ మిగతా 2లో..

# బాలగోముడు యుద్ధవీరుడు

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

ములుగు మండలం అంకన్నగూడెం బాలకుమారస్వామి జాతరకు హాజరు



2 లో

# మేడారం జాతర వివిఐపి రహదారిని పరిశీలించిన సిఎంఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ



తాడ్వాయి ఫిబ్రవరి 5మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వివిఐపి వాహనాలు వచ్చే రహదారిని వి వి ఐ పి వాహనాల పార్కింగ్ స్థలాన్ని, మేడారం తాత్కాలిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని కె.ఎస్. శ్రీనివాసరాజు చీఫ్ మినిస్టర్ మిగతా 2లో..

# మేడారం సమ్మక్క-సారక్క హుండీ లెక్కింపు ప్రక్రియను ప్రారంభించిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



2 లో

# సూర్య కథనానికి అధికారుల స్పందన



2 లో



## మేడారం సమ్మక్క-సారక్క హుండీ లెక్కింపు ప్రక్రియను ప్రారంభించిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హనుమకొండ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ టిటిడి కల్యాణ మండపంలో మేడారం సమ్మక్క-సారక్క వనదేవతల హుండీ లెక్కింపు ప్రక్రియను మంత్రి శ్రీమతి కొండా సురేఖ గురువారం అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, మేడారం జాతరకు దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు సమర్పించిన కానుకలను పూర్తిస్థాయి భద్రతా చర్యలు, పారదర్శక విధానాలతో లెక్కించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు ప్రక్రియ మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో, సంబంధిత అధికారుల సమక్షంలో నిబంధనల ప్రకారం నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు. భక్తుల విశ్వాసానికి ఎలాంటి లోటు లేకుండా, ప్రతి రూపాయి జాగ్రత్తగా లెక్కించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వినియోగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. మేడారం సమ్మక్క-సారక్క వనదేవతల ఆశీస్సులతో జాతరను విజయవంతంగా నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్య కథనానికి అధికారుల స్పందన

ఇనుగుర్తి, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ (సూర్య): మెనూ ప్రకారం విద్యార్థులకు అందని భోజనం అనే శీర్షికతో బుధవారం సూర్య పత్రికలో ప్రచురితమైన వార్తకు జిల్లా షెడ్యూల్ కులాలకు సంబంధించిన అధికారులు స్పందించి సెక్టర్ ఇంచార్జ్ బిక్షపతిని ఎస్సీ బాలుర వసతి గృహంకు తనిఖీ నిమిత్తం గురువారం పంపించారు. ఈ సందర్భంగా ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన సెక్టార్ ఇంచార్జ్ బిక్షపతి విచారణ అనంతరం హాస్టల్ వార్డెన్ పై తగు చర్యలను తీసుకొనటపై పూర్తి నివేదికను జిల్లా షెడ్యూల్ అధికారికి సమర్పించినట్లు తెలిపారు.

## మేడారం జాతరలో మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ విచారణ



తాడ్వాయి ఫిబ్రవరి 5మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ గా మారిన మేడారంలోని బాలికపై గ్యాంగ్ రేప్ అనే అంశంపై గురువారంజాతీయ మహిళా కమిషన్ ప్రాథమికంగా విచారణ చేపట్టారు .మేడారం జాతరలో మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ ఆరోపణలపై స్పందించి ఎంక్వయిరీ కమిటీని జాతీయ మహిళా కమిషన్ ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగామహిళా కమిషన్ సభ్యురాలు డెలినా, కంచన్ కట్టర్ ఆధ్వర్యంలో విచారణ కమిటీ బృందం గురువారం మధ్యాహ్నం ములుగు జిల్లాకు చేరుకున్నారు ములుగు కలెక్టరేట్ లో కలెక్టర్ దివాకర, ఎస్పీ రామ్ నాథ్ కేకన్ తో భేటీ అయ్యారు.అనంతరం మేడారం జాతర పరిసరాలలో గ్యాంగ్ రేప్ జరిగిందని భావిస్తున్న ప్రాంతం పరిశీలించారు . పోలీసుల నుండి లిఖిత పూర్వక రిపోర్ట్ వచ్చాక జాతీయ మహిళా కమిషన్ కు ఫైనల్ నివేదిక అందించనున్న ఎంక్వయిరీ బృందం సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ ,రెవెన్యూ, మహిళా సంఘాల, అధికార ప్రతినిధులు తదితరులున్నారు.

# బాలగోముడు యుద్ధవీరుడు

ములుగు రూరల్, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ సూర్య : గ్రామాల్లో నిర్వహించే పండుగలు పల్లెలకు పునరుజ్జీవాలని, బాల కుమారస్వామి (బాలగోముడు) యుద్ధవీరుడని, సమ్మక్క తల్లికి అండగా నిలిచారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ములుగు మండలం అంకన్నగూడెం గ్రామంలో నిర్వహించిన బాలకుమారస్వామి జాతరకు హాజరైన మంత్రి సీతక్క ఆలయ అభివృద్ధి కోసం ఎస్డీఎఫ్ నిధుల ద్వారా రూ.5లక్షలతో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సాంప్రదాయబద్ధంగా పూజారులు స్వాగతం పలకగా గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేశారు.





బాలగోముడికి ప్రత్యేకంగా మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల కొంగుబంగారం సమ్మక్క తల్లికి యుద్ధ సమయంలో బాలకుమారస్వామి అండగా నిలిచారని, గండ్ర గొడ్డలి రూపంలో బాలగోముడిని కొలవడం ప్రత్యేకత అన్నారు. కొడిశాల గుట్ట నుంచి బాలకుమారస్వామిని తీసుకొచ్చి జాతర నిర్వహించుకోవడం సంతోషకంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లను సన్మానించిన మంత్రి ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం, సీసీ రోడ్లు తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ జాతరలో వరంగల్ డీఎంహెచ్వో డాక్టర్ అల్లెం అప్పయ్య, స్థానిక సర్పంచ్ రాజు, పూజారులు, తదితరులు పాల్గొన్నారు.




## హోరా హోరీ పోరు...

మొదటి పేజీ తరువాయి..

వైఫల్యాలను ఓటర్ల ముందు ఎండగడుతున్నారు. కొత్త అభ్యర్థులు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరు తున్నారు. మాజీ లు గతంలో చేసిన అభివృద్ధి పనులు చెబుతూ భవిష్యత్తులో చేసే పనులలో వివరి స్తున్నారు.ప్రచార సమయంలో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు అన్న, అక్క, వదిన , అమ్మ , తాత అంటూ ఆత్మీయతంగా పలుకరి స్తున్నారు. ఫోటోలు, గుర్తులతో కూడిన గోడ ప్రతుల తో ఇం టింటికి, జన సంచారం ఉన్న ప్రాంతాల్లో ప్రదర్శిస్తున్నారు.

### ఇంటింట ప్రచారాలు...

మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే రిజర్వేషన్ అనుకూలించిన అభ్యర్థులు ఇంటింట ప్రచారాలు షురూ చేశారు. పోలింగ్ సమీపిస్తుండడంతో ప్రచారాన్ని ఉధృతంగా చేశారు. అభ్యర్థులు ప్రచారా నికి వెళ్లే ముందు రోజు వారీగా మంది మార్బలం కోసం ప్రత్యేకంగా స్థానికులను నియమించకుం టున్నారు. కార్యక్రమాన్ని బట్టి సంఖ్య ఆధార పడి ఉంటుంది. పార్టీకి చెందిన పెద్ద నాయకులు ప్రచారంలో పాల్గొంటే ఎక్కువ సంఖ్యలో జన సమీకరణ చేస్తున్నారు. పార్టీ స్థాయిని బట్టి సాయంత్రం ప్రచార ప్రాతిపదికన డబ్బులు చెల్లిస్తున్నారు. ఉదయం ఒకసారి ప్రచారానికి రూ . 200 రాత్రి వరకు ఉంటే 300 చెల్లిస్తున్నారు.

### సోషల్ ప్రచారం.....

అభ్యర్థులు సోషల్ మీడియా వేదికగా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వార్డుల పేరిట వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఓటర్ల పోన్ నంబర్లు యాడ్ చేశారు. ఏ రోజుకారోజు ఎన్నికల ప్రచార ఫోటోలు, వీడియోలు పంపిస్తున్నారు. ఎన్నికల హామీలను ప్రకటిస్తున్నారు.

## మేడారం జాతర వివిఐపి రహదారిని పరిశీలించిన సిఎంఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ



మొదటి పేజీ తరువాయి..

ప్రిన్సిపల్ సెక్రెటరీ, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సి ఎం ఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్.శ్రీనివాసరాజు అధికారులతో మాట్లాడుతూ జాతర సమయంలో వివిఐపి వాహనాలు వచ్చే మార్గం లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయో వాటి నివారణ చర్యలు ఏ విధంగా తీసుకోవాలనే అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2026 మహా జాతరలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని 2028 జాతరలో సమస్యలు పునరావృతం కాకుండా పకడ్బందీగా ప్రణాళికల సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు.వచ్చే జాతరలో భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం ప్రభుత్వం ఇప్పటినుంచే ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తుందని జాతర విజయవంతం చేయడానికి కృషిచేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఆర్ అండ్ బి,ఆర్టీసీ,పంచాయతీ రాజ్ , పోలీస్ శాఖ లతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం



## 1వ వార్డులో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి గడప గడప ప్రచారం

## తాళ్లపల్లి శ్రీలతను గెలిపించాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి

తొర్రూర్ ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ (సూర్య) : అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ ఎన్నికల ప్రచారం 1వ వార్డులో కాంగ్రెస్ ప్రచార ఊపందుకుంది. ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గడప గడప ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తాళ్లపల్లి శ్రీలతను అధిక మెజార్టీతో గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రజల నుండి విశేష స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1వ వార్డు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆమె కోరారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా వార్డులో అనేక సమస్యలు నెలకొన్నాయని, ఆమె పేర్కొన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ప్రజలకు ఇచ్చిన హామీలను ఎన్ని అడ్డంకులు వచ్చినా నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆమె తెలిపారు. దానిలో భాగంగానే ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు తెలంగాణ మహిళా మణులకు ఉచిత బస్సు సౌకర్యం, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, రైతు భరోసా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర, సన్నాలకు 500 బోనస్ , రేషన్ కార్డ్ పేదలకు సన్న బియ్యం పంపిణీ, ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు, క్యాంటీన్లు అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అదేవిధంగా వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను వార్డు కౌన్సిలర్ల గెలుపు అనంతరం ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కావున వార్డు ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను గుర్తించి కాంగ్రెస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించి, మున్సిపల్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి రమేష్ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## భూ సేకరణ పనులు వేగవంతంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్: భూసేకరణ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా చేపట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ₹జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ లో గురు వారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధ్వర్యంలో భూసేకరణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ లో వివిధ దశల పురోగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. యూనిట్-ఐ పరిధిలో అవార్డు , పీఎన్ దశలో, పెండింగ్లో ఉన్న భూసేకరణ ప్రక్రియ కు సంబందించిన అవార్డు విచారణను రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు, సర్వేయర్లతో కలిసి గ్రామాల వారీగా సంయుక్త తనిఖీల ద్వారా ఒక వారం లోపు పూర్తి చేయాలని తెలిపారు. పెగ్ మార్కింగ్ పనులను ఒక నెలలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.యూనిట్-ఐఐ పరిధి కి సంబందించి పెండింగ్ లో ఉన్న వివిధ పనులను ఒక వారం లోపు, పెగ్ మార్కింగ్ను ఒక నెలలోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, జనగామ పరిధిలో అవార్డు దశలో ఉన్న భూసేకరణ పెండింగ్లో పనులను వారం లోపు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చీతకోడూరు ఆర్ఎంసి సంబంధించి అవార్డు విచారణను సర్వే , పేమెంట్ వెరిఫికేషన్ టీం ద్వారా ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు సర్వేయర్లతో కలిసి సంయుక్త తనిఖీ నిర్వహించి, పెండింగ్లో ఉన్న పనులను పూర్తిచేయాలని సూచించారు. అశ్వరావుపల్లి ఆర్ఎంసి కి సంబంధించిన భూసేకరణను కూడా వారం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, పాల్గొన్నారు.

# పోలీసుల నిర్లక్ష్యంతోనే న్యాయవాది స్వప్న హత్య

## పోలీసు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## వరంగల్, హనుమకొండ న్యాయవాద సంఘాల డిమాండ్



వరంగల్ లీగల్: 5 ఫిబ్రవరి: మేజర్ న్యూస్ (సూర్య): రంగారెడ్డి జిల్లాకు చేవెళ్ల కు చెందిన యువ మహిళా న్యాయవాది స్వప్నను సుపారీ గ్యాంగ్ చేతుల్లో అత్యంత కిరాతకంగా హత్య చేయడాన్ని వరంగల్, హనుమకొండ న్యాయవాద సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ దారుణ ఘటన పూర్తిగా పోలీసు అధికార గణం నిర్లక్ష్య ధోరణి ఫలితమేనని,ఈ హత్యకు పాల్పడ్డ నిందితులతో పాటు విధుల్లో ఘోరంగా విఫలమైన బాధ్యులైన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం న్యాయవాదులు విధులను బహిష్కరించి జిల్లా న్యాయస్థానం ప్రధాన గేటు ముందు బైఠాయించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ తన ప్రాణాలకు ముప్పు ఉందని స్వప్న ఉన్నత స్థాయి పోలీసు అధికారుల నుండి సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్సై వరకు పలుమార్లు వ్రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసినప్పటికీ, పోలీసులు సదరు ఫిర్యాదు పై పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదని తీవ్రంగా విమర్శిం చారు. పోలీసు శాఖ బాధ్యతా రాహిత్య ధోరణి కారణంగానే ఒక ప్రతిభావంతమైన యువ న్యాయవాది తన ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటన రాష్ట్ర న్యాయవ్యవస్థకే సవాల్గా మా రిందని, న్యాయవాదుల భద్రత విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించిందని మండిప డ్డారు. విధుల్లో నిర్లక్ష్యం వహిం చిన పోలీసు అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని, ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి నిందితులకు అత్యంత కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఇప్పటికైనా కళ్ళు తెరిచి వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు అమలుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని, కోర్టు ప్రాంగణాలు, న్యాయవా దుల కార్యాలయాలకు తగిన భద్రత కల్పించాలని, బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పలువురు న్యాయవాదులు మాట్లాడారు. ఈ సందర్భంగా వరంగల్ న్యాయవాద సంఘం అధ్యక్షులు వలుస సుధీర్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణం రూపొందించాలని, ఐక్య కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని రక్షణ చట్టం రూపొందించేవరకు నిరసన పోరాటాన్ని కొనసాగిస్తామని, న్యా యవాదుల భద్రత పట్ల ప్రభుత్వం ప్రాధాన్యత నివ్వాలని, ప్రజాస్వామ్యంలో న్యాయవాదులపై దాడిని న్యాయవ్యవస్థపై దాడిగానే చూడాలని, న్యాయవాదులు తమ ప్రాణాలను ఒడ్డి న్యాయవ్యవస్థకు ప్రాణం పోస్తున్న యోధులన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ న్యాయవాద సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణ, వరంగల్ హనుమకొండ జిల్లాల బార్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్, చిర్ర రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శులు డి.రమాకాంత్ ,కొత్త రవి మహిళా కార్యదర్శి రేవూరి శశిరేఖ , సంయుక్త కార్యదర్శి ఎం కె అంబేద్కర్, తదితర రెండు జిల్లాల బార్ కార్యవర్గాలు, పలువురు సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.










# స్థిరమైన వ్యవసాయమే మన లక్ష్యం



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 05,మేజర్ న్యూస్ (సూర్య):ఈ నేల మన సంపద అని దాన్ని కాపాడుకుంటేనే మన భవిష్యత్తు భద్రత అని దాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.భూమి ఆరోగ్యం పరిరక్షణ, పంట దిగుబడుల పెంపు, భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించాలనే లక్ష్యంతో స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ లో గురువారం స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణ మీద అవగాహన కలిగి ఉండాలన్నారు భూమి మనకు ఇచ్చిన అపారమైన వనరులలో నేల అత్యంత ముఖ్యమైనదని నేల సారాన్ని కాపాడినప్పుడే వ్యవసాయం సుస్థిరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అధికంగా రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగించడం వల్ల నేల కాలుష్యం పెరిగి, నేలలోని సహజ సూక్ష్మజీవులు నశిస్తున్నాయని తెలిపారు. నేల సార పరీక్ష చేయించుకోవడం ద్వారా అవసరమైన పోషకాలను మాత్రమే వినియోగించవచ్చని, దీని వల్ల పంట దిగుబడులు పెరగడమే కాకుండా నేల కాలుష్యం కూడా తగ్గుతుందని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ పొలాల నుండి లేదా పరిసర రైతుల పొలాల నుండి నేల నమూనాలను సేకరించాలని, అలాగే ఈ అంశాన్ని తమ తల్లిదండ్రులకు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

వివరించి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా నేల పరీక్ష చేయించుకొని, సిఫారసుల ప్రకారం ఎరువుల వినియోగం చేసేలా విద్యార్థులు తమ పరిసరాల రైతులకు అవగాహన కల్పించాలన్నారు.భూ సార పరిరక్షణ అలాగే వివిధ రకాల నేలల గురించి విద్యార్థులకు ఉన్న అవగాహనను కలెక్టర్ పరీక్షించారు అదే విధంగా దిక్సూచి కార్యక్రమం ఎలా అమలు అవుతుంది, పిల్లలకు అందించే ఐరన్ టాబ్లెట్స్ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు వివరించిన నేల నమూనా సేకరణ విధానాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.నేల సంరక్షణపై వ్యవసాయ శాఖ సూచనలువ్యవసాయ శాఖ అధికారులు విద్యార్థులకు క్రింది అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు:

### సహజ సూక్ష్మజీవుల పరిరక్షణ:

అధిక రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకం వల్ల నేల జీవరాసులు నష్టపోతున్నాయని, జీవ కార్మిక మరియు సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం 22 రకాల నేలలతో సంపన్నమని వివరించారు.

### పచ్చి రొట్టె ఎరువుల వినియోగం:

జీలుగా, జనుము, పిల్లిపెసర వంటి పచ్చి రొట్టె ఎరువుల పంటల వాడకం ద్వారా నేల సారాన్ని పెంపొందించవచ్చని, సూక్ష్మ పోషకాల కొరతను సహజ పద్ధతుల్లో తీర్చవచ్చని వివరించారు. వేసవికాలంలో దుక్కి దున్నే విధానం గురించి వివరిస్తూ వాలుకు అడ్డంగా దున్నడం వల్ల భూమి కోతను నివారించడంతో పాటు నేలలో కర్బన పదార్థాలు మరియు నేల నిర్మాణం కాపాడబడుతుందని తెలిపారు.

### లవణ సమస్య నివారణ:

లోతైన బోర్లు తీయడం వల్ల లవణ సమస్యలు పెరుగుతున్నాయని, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా ఈ సమస్యను




నివారించవచ్చని సూచించారు. దీర్ఘకాలిక నేల పరిరక్షణకై ఒక అంగుళం నేల తయారవ్వడానికి శతాబ్దాల సమయం పడుతుందని, అందుకే నేల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. విద్యార్థుల నమోదు డిజిటల్ శిక్షణ ఈ స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్లో భాగంగా 50 మంది విద్యార్థులను స్కూల్ లాగిన్లో నమోదు చేశారు. ఈ విద్యార్థులు తమ పొలాల నుండి లేదా సమీప పొలాల నుండి నేల నమూనాలను సేకరించనున్నారు నేల నమూనా సేకరణలో పాటించాల్సిన డుఅండ్ డోంట్స్ ను వివరంగా తెలియజేశారు సేకరించిన నమూనాలను సాహితి యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసే విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు ఈ స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులను నేల ఆరోగ్య అవగాహన దూతలుగా తీర్చిదిద్దుతూ, వారి ద్వారా రైతు కుటుంబాల్లో శాస్త్రీయ నేల నిర్వహణ పద్ధతులపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని,ఆర్డీవో డిఎస్ వెంకన్న, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి చంద్రన్ కుమార్, తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేణు గోపాల్ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు వసంత సుగుణ వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతిభ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ రూల్స్ తప్పక పాటించాలి

**పోలింగ్, చెక్ పోస్టు ఆకస్మికంగా తనిఖీ**

**మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు, శ్యాం లాల్**

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 05మేజర్ న్యూస్): ఎలక్షన్ రూల్స్ ను ప్రతి ఒక్కరు పాటించాలని మున్సిఫల్ ఎన్నిలక సాధరణ పరిశీలకులు శ్యామ్ లాల్ అన్నారు.గురువారం కేసముద్రం,తొర్రూరు మండలలో విస్తృతంగా పర్యటించారు.కేసముద్రం పోలింగ్ స్టేషన్ లు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం,కౌంటింగ్, కేంద్రం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం తొర్రూరు మండల కేంద్రంలో కౌంటింగ్ సెంటర్ స్ట్రాంగ్ రూమ్ డిస్ట్రిబ్యూషన్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, క్షేత్రస్థాయి సిబ్బంది నుండి ప్రతి ఒక్కరూ ఎలక్షన్ రూల్స్ ను తప్పక పాటించాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలు, పంపిణీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్,



కౌంటింగ్ కేంద్రాలు తదితర ప్రదేశాలలో సిబ్బందికి, ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.పోలీస్,ఎక్సైజ్, రెవెన్యూ తదితర విభాగాల సిబ్బంది నిత్యం తనిఖీలు నిర్వహించాలని ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సిబ్బంది కృషి చేయాలని కోరారు.ప్రచార సామాగ్రి మైక్, సభలు, వాహన అనుమతులు ముందస్తుగా తీసుకోవాలని ఎన్నికల నిబంధనలు పాటించే విధంగా అభ్యర్థులకు స్థానిక సిబ్బంది మున్సిపల్ కమిషనర్లు అవగాహన కల్పించాలని అన్నారు.ఇప్పటికే ఐదు మున్సిపల్ ఎన్నికలు జరిగే పరిధిలలో సిబ్బందిని నియమించడం జరిగిందని,వారికి పలు దఫాలలో శిక్షణ తరగతులు కూడా నిర్వహించడం జరిగిందన్నారు.ఈ తనిఖీలలో అబ్జర్వర్ వెంట స్థానిక మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.



## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



కేసముద్రం,ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ (సూర్య); ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న పిలుపునిచ్చారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని సాధికార మండల సమాఖ్య కార్యాలయంలో డిఆర్డిఏ, ఏపిఎం కృష్ణమూర్తికి తెలంగాణ ఐకెపి ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు ) అనుబంధ కేసముద్రం ఐకెపి వివోఏ మండల అధ్యక్ష కార్యదర్శులు వచ్చాల సాంబయ్య,భూక్య నెహ్రూ ఆధ్వర్యంలో ఏపిఎంకు సమ్మె నోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా జల్లే జయరాజు,గొడిశాల వెంకన్న మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు పెట్టుబడి దారులకు అప్పజెప్తూ కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తుందని,ఉన్న ఉద్యోగాలనే తొలగిస్తుంద ని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాదిమంది కార్మికులు ప్రాణాలు అర్పించి పోరాడి తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్మికులకు ఉరితాల్లుగా మారే నాలుగు లేబర్ కోడలు తెచ్చి 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచి కార్మిక వర్గా శ్రమను కార్పొరేట్లకు దోచిపెడు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం స్పందించి నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి 29 కార్మిక చట్టాలను కొనసాగించా లని అన్నారు.అదేవిధంగా చాలీచాలని వేతనాలతో గ్రామ స్థాయిలో గ్రామైక్య సంఘాలలో వివోఏలుగా విధులు నిర్వహిస్తున్న వారికి కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి, సెర్ప్ ద్వారానే వివోఏల ఖాతాలో వేతనాలు జమ చేయాలని అన్నారు.ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కేసముద్రం మండల ప్రజలు, సిఐటియు అనుబంధ రంగాల కార్మికులు అందరు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాందాటి కళావతి, లక్ష్మణ్ ,గోవర్ధన్ విమల,ఉమ, యాకలక్ష్మి, మంజుల,అనిత తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన సందర్భంగా అధికారులు సమన్వయంతో పని చేయాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్:జిల్లాలో ఈ నెల 8వ తేదీన జరిగే ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో సీఎం పర్యటనకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, వైద్య, విద్యుత్, అగ్నిమాపక, దేవాదాయ, డీఆర్డీఓ, ఎక్సైజ్, ఆర్డబ్ల్యూఎస్, రవాణా, ఆర్టీసీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా శాఖల వారీగా నిర్వర్తించాల్సిన విధులపై దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి, శాఖల వారీగా కేటాయించిన బాధ్యతలను వివరించారు.హెలిప్యాడ్ వద్ద ఉన్న విద్యుత్ వైర్లను తొలగించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కోటంచ, చెల్పూర్ హెలిప్యాడ్ల వద్ద అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక వాహనాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు.అత్యవసర వైద్య సేవల కోసం కొడవటంచలో సేఫ్ హౌస్ ఏర్పాటు చేయాలని తెలిపారు. చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే సభా ప్రాంగణం వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెల్పూర్లో పబ్లిక్ మీటింగ్ జరిగే ప్రాంతంలో ఆయుష్ ఆసుపత్రిలో సేఫ్ హౌస్ ఏర్పాటు చేయడంతో పాటు, మీటింగ్ ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు.ఆర్ అండ్ బి శాఖహెలిప్యాడ్ను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, అవసరమైన చోట్ల బారికేడింగ్ ఏర్పాటు



చేయాలని ఆదేశించారు.రవాణా శాఖసీఎం కాన్వాయ్కు అవసరమైన వాహనాల ఏర్పాటు, సీఎం ప్రయాణానికి వినియోగించే వాహనాల ఫిట్నెస్ తనిఖీలు, అనుభవజ్ఞులైన డ్రైవర్ల నియామకం చేయాలని స్పష్టం చేశారు.దేవాదాయ శాఖ కొడవటంచ ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, వీఐపీల ప్రోటోకాల్ అమలు చేయడంతో పాటు పురోహితుల నియామకం చేయాలని సూచించారు. కొడవటంచ ఆలయ ప్రాముఖ్యతను తెలియజేసేలా వివరమైన నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులకు సీఎం పర్యటన సమాచారం తెలియజేయాలని తెలిపారు. పబ్లిక్ మీటింగ్ ప్రాంగణంలో సైన్బోర్డులు, తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిబ్బంది, వీఐపీ పాసులు, వాహన పాసుల జారీపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్సూర్ నాయక్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, డీఆర్డీఓ బాలకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్వేత, ఆర్టీసీ డీఎం ఇందు, డిపిఓ శ్రీలత, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# కారు ప్రచార జోరు

### 11 వార్డు అభ్యర్థి కర్నే నాగరాజును గెలిపించాలంటు విస్తృత ప్రచారం

### మునిసిపల్ లో ఎగిరేది బీఆర్ఎస్ జెండే: మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



తొర్రూర్ ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూరు మున్సిపల్ పై ఎగిరేది గులాబీ జెండా అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం 11వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి కర్నే నాగరాజు ను గెలిపించాలంటూ గడపగడప విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ప్రజల నుండి విశేష స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రెండు సంవత్సరాలు మాయమాటలతో పబ్బం గడిపిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ, 6 గ్యారంటీలను అమలు చేయకుండా మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తూ ప్రజల్ని మరొకసారి మోసగించాలని ప్రయత్నిస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలే కాకుండా అడగని సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు అందజేసిన ఘనత కల్వకుంట్ల చంద్రశేఖఆర్ రావు కి దక్కుతుందన్నారు. అదేవిధంగా 14 సంవత్సరాలు అలుపెరుగని పోరాటాన్ని నిర్వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందని, ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ లాంటి బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మరిచిపోయి కల్లబొల్లి మాటల కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తెచ్చి, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రేపు రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని, ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో తొర్రూర్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ చేసింది ఏమీ లేద న్నారు. కావున తొర్రూర్ మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కర్నే నాగరాజును అధిక మెజార్టీతో గెలిపించి ప్రజలు పట్టణ అభివృద్ధికి సహకరించా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్నే సోమయ్య పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మండల కార్యదర్శి నల్ల మాస ప్రమోద్ డివిజన్ అధ్యక్షులు రెడ్డ బోయిన మహేష్ , యూత్ అధ్యక్షులు చింతల రాజు కొలుపుల సోమయ్య ఉప్పలయ్య సందీప్ కిరణ్ కె సోమయ్య సుధాకర్ కృష్ణ సమ్మక్క ముఖ్య నాయకులు మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో డివిజన్‌లో బీజేపీ జోరు

## పుల్ల స్వరూప గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం

పరకాల, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపల్ ఎన్నికల్లో నాలుగో డివిజన్ కౌన్సిలర్గా పోటీ చేస్తున్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థి






పుల్ల స్వరూపకు మద్దతుగా ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. నాలుగో డివిజన్ ఇంచార్జి, జిల్లా కోశాధికారి ఎర్ర రామన్నతో పాటు ఆ డివిజన్కు చెందిన బూత్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందని పేర్కొంటూ, అభివృద్ధి కొనసాగాలంటే భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పుల్ల స్వరూపను గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచారంలో పుల్ల రాజు, సాంబయ్య, ఈశ్వర్, అభిరామ్, లత, దీప, సుజాతతో పాటు వార్డు ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# వైద్యాధికారి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో

# ఆశా డే కార్యక్రమం





వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 5 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని గురువారం ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆశా డే. కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆశా కార్యకర్తల నెలవారి రిపోర్టును పరిశీలించడం జరిగింది.జాతీయ కుష్టి నిర్మూలన కార్యక్రమం స్పర్శ కుష్టి వ్యాధి అవగాహన కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వ తారీకు వరకు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లో గ్రామాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఎదిర వైద్య అధికారి డాక్టర్ వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు సమావేశంలో తెలియ పరచడం జరిగిందిక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పవన్ కళ్యాణ్ ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు సమావేశంలో పాల్గొనడం జరిగింది.





## జనగామ 28వ వార్డులో దూసుకుపోతున్న ఫుట్బాల్

### కే. సునీతా రాణికి పురుషులు మహిళల నుంచి విశేష స్పందన

జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్):జనగామ మున్సిపాలిటీ 28వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఫుట్బాల్ గుర్తుతో పోటీ చేస్తున్న కే. సునీతారాణికి మహిళల నుంచి విశేష స్పందన లభిస్తోంది.వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సునీతారాణికి స్థానిక మహిళలు





ఆత్మీయ స్వాగతం పలుకుతూ తమ మద్దతు తెలియజేస్తున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇస్తున్నారు. మహిళల సంక్షేమం, స్వయం ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ప్రచారం ప్రతి రోజు మరింత ఊపందు కుంటుండగా, ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మహిళలు స్వచ్ఛం దంగా ముందుకు వస్తూ సునీతారాణికి బలమైన మద్దతు ప్రకటిస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ఖర్చులు పక్కాగా చూపించాలి

### కమిషనర్ రమేష్




ములుగు, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ సూర్య : ములుగు మున్సిపాలిటీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల విషయంలో ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ టి.రమేష్ స్పష్టం చేశారు. మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు ఖర్చు పరిమితి రూ.1లక్షగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పరిమితిని మించినట్లయితే తెలంగాణ మున్సిపాలిటీల చట్టం–2019 ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల లావాదేవీల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరిచి అన్ని ఖర్చులను అదే ఖాతా ద్వారా నిర్వహించాలని, నగదు చెల్లింపులు ఒక్కొక్కరికి రూ.5వేలు మించరాదని తెలిపారు. అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు రూ.10వేలకు మించి నగదు కలిగి ఉండరాదని ఆదేశించారు. ప్రచారానికి సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లు, వాహన అద్దె, సభల ఏర్పాట్లు, భోజనం, వలంటీర్ల ఖర్చులు సహా అన్ని వ్యయాలను రోజువారీగా ఖర్చు పుస్తకంలో నమోదు చేసి రసీదులు జత చేయాలని తెలిపారు. ఎన్నికల ఖర్చుల లెక్కలను ఫిబ్రవరి 5, 7, 9 తేదీల్లో ఎన్నికల అధికారి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం 45రోజుల్లోపు తుది ఖర్చు లెక్కలను మున్సిపల్ కమిషనర్కు సమర్పించకపోతే అనర్హత వేటు, పదవి రద్దు వంటి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నిబంధనలు ములుగు మున్సిపాలిటీ పరిధిలో జరిగే ఎన్నికలకు వర్తిస్తాయని కమిషనర్ స్పష్టం చేశారు.

## జనగామ పట్టణంలో సమస్యలతో మరుగున పడుతున్న కులవృత్తులు

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్): జనగామ పట్టణ కేంద్రంలో కులవృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న విశ్వకర్మ మనుమయులు తమ సమస్యలపై ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాపుల యజమానులతో చర్చలు జరిపి తమ హక్కులను సాధించుకున్నారు వివరాల్లోకి వెళితే పట్టణంలోని కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు దిగోజు సాంబాచారి ఆధ్వర్యంలో పట్టణంలో పనిచేస్తున్న విశ్వకర్మలు యూపీవీసీ డబ్ల్యూపీసి మెటీరియల్ తో పనులను కోల్పోయి అవస్థలు పడుతున్న తరుణంలో కొద్దో గొప్పో గా ఉన్న పనులను కూడా ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాపు యజమానులు తమ వస్తువులను అమ్ముకోకుండా పనులు కూడా మేమే చేయిస్తామని కార్పెంటర్ వృత్తిదారుల పొట్ట కొడుతున్నారు ఎన్నో రోజులుగా జరుగుతున్న ఈ పరిణామాన్ని గ్రహించిన కార్పెంటర్ సంఘం పెద్దలు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని మా యొక్క కులవృత్తి అయినటువంటి పనుల్ని మీరు ఎలా చేస్తారు అని షాపుల యజమానులతో సమావేశమై తరతరాలుగా వస్తున్న మా కులవృత్తులను మీరు ఎలా చేస్తారని గట్టిగా వారితో వాదించి తమ వృత్తి పనులు వేరే వాళ్ళు చేయడానికి వీలు లేదని... తరతరాలుగా వంశపార్యం పర్యంగా వస్తున్న మా వృత్తిని ఎవరు చేయకూడదు అని ఒప్పందం కుదుర్చుకొని చివరకు షాపు యజమానులతో మేము ఇకపై మీ పనులు చేయమని వాగ్దానం తీసుకున్నారు ఇకపై మా వృత్తి మేమే చేసుకుంటామని మీ షాపులో ఉన్నటువంటి సామానులు మీరు అమ్ముకోవాలి కానీ పనులు



చేయొద్దని వారితో చెప్పి ఒప్పందం చేసుకుని పనులు లేక ఇబ్బంది పడుతున్న తోటి కార్పెంటర్లకు మంచి పరిష్కారం చేశారని వచ్చిన పెద్దలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా మనుమయ సంఘం గౌరవ అధ్యక్షులు దీగోజు నరసింహ చారి, పట్టణ ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధిరాములు, ప్రధాన కార్యదర్శి యాసోజు నాగరాజు, కోశాధికారి సాతెల్లి రాజు, యూత్ అధ్యక్షులు సరబోజు రాజు, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్, కాసోజు సంతోష్ ముమ్మాడి గణేష్ మరియు షాపు యజమానులు ఇంకా కార్పెంటర్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 5 (మేజర్ న్యూస్ సూర్య) : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా.. కోట్లాదిమంది భక్తులకు కొంగు బంగారు తల్లులుగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు దక్కించుకున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో పోలీసుల పాత్ర అద్భుతం.. అనిర్వచనీయం. మేడారం జాతరలో 250 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు.. అన్ని శాఖల అధికారులు పనిచేసినప్పటికీ పోలీసుల పాత్ర మాత్రం మేడారం జాతరలో ఎప్పటికీ చెరగని ముద్ర గానే నిలుస్తుంది. ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ, పూజారుల మనోభావాలను గౌరవిస్తూ వివిఐపి, వీఐపీ ప్రోటోకాల్, ట్రాఫిక్ సమస్య, భక్తులను క్రమబద్ధీకరించడం సమ్మక్క తల్లి, సారలమ్మ తల్లి, గోవిందరాజులు, పగిడిద రాజులు మేడారం గద్దెలను చేరుకునే ఉద్విగ్న క్షణాలను... కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని పోలీసులు, ఇతర శాఖల అధికారులు జాతర నిర్వహణ పూర్తి చేయవలసి ఉంటుంది. అయితే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు నెలరోజుల ముందు నుండి భక్తులు రద్దీ విపరీతంగా పెరిగిపోయింది దీంతో ఓవైపు అభివృద్ధి పనులు మరోవైపు భక్తుల క్రమబద్ధీకరణ అన్ని శాఖల అధికారులకు కత్తి మీద సవాల్ గానే నిలిచాయి. మరోవైపు మంత్రి సీతక్క పూర్తిస్థాయిగా స్థానికంగానే ఉండడం ముఖ్యమంత్రి నుండి మంత్రులందరూ మేడారం వచ్చి క్యాబినెట్ సమావేశం నిర్వహించడం.. ఇటువంటి తరుణంలో మేడారం జాతర విజయవంతం చేయడం జిల్లా పోలీస్ యంత్రాంగానికి అతిపెద్ద సవాల్ గా నిలిచింది. అయితే ఈ సవాల్ అన్నింటిని తన చిరునవ్వుతో స్వీకరిస్తూ తల్లుల సేవలో తరించిపోతూ పోలీస్ అధికారులకు, సిబ్బందికి





**అహర్నిశలు శ్రమించి.. అద్భుతంగా పనిచేసి**

**ఐపీఎస్ హోదా మర్చిపోయి.. మేడారం తల్లుల సేవ కోసం తపించిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్**

**30 రోజులపాటు రాత్రి పగలు జాతర విజయవంతం పైనే దృష్టి**


**పోలీస్ లందరికీ ఆదర్శంగా నిలుస్తూ తనదైన శైలిలో ముద్ర వేసుకున్న జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్**

# పోలీసుల సమిష్టి కృషితో మేడారం జాతర విజయవంతం



రోల్ మోడల్ గా జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఈ మేడారం జాతరలో తనదైన ముద్రను సంపాదించుకున్నారు. విధి నిర్వహణలో ఎన్నో ప్రాంతాల్లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టినప్పటికీ ములుగు జిల్లాలో ప్రతిష్టాత్మకమైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయడంలో ఎస్పీ రామ్నాథ్ కేక పాత్ర అమోఘం. ప్రతి అధికారికి తన జీవితం లో గుర్తుండిపోయే ఆ అపురూపమైన మధుర క్షణాలు పదిల పరుచుకోవడంలో ఎస్పీ విజయవంతం అయ్యారు. మేడారం జాతరలో 13 వేల మంది పోలీస్ సిబ్బంది, మల్టీజోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి, వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, వీరితోపాటు 20 మంది యువ ఐపీఎస్, 35 మంది అదరపు ఎస్పీలు, 20 మంది ట్రైనింగ్ డిఎస్పీలు, 75 మంది డిఎస్పీలు, 300 మంది ఇన్స్పెక్టర్లు, 500 మంది సబ్ ఇన్స్పెక్టర్లు, ఇంతమంది పోలీస్ సిబ్బం దిని సమన్వయం చేసుకోవడంలో జిల్లా ఎస్పీ విజయవంతం అయ్యారు. ఓవైపు సిబ్బంది సమన్వయం మరోవైపు వారికి సౌకర్యాలు కల్పించడం జిల్లా ఎస్పీగా అతిపెద్ద సవాల్. ఏది ఏమైనా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర విజయవంతం కావడంలో పోలీసుల పాత్ర ఎంత ఉందనేది అతిశయోక్తి కాదు. ఇందులో పోలీసుల పాత్ర వీటిలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ పాత్ర 2026 మేడారం సమ్మక్క సారక్క జాతర చరిత్రలో చెరగని ముద్ర గాని నిలుస్తుంది.













# విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

### వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో బోధన చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



వరంగల్, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం వరంగల్ నరేంద్ర నగర్లోని పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు, సాయంత్రం విద్యార్థులకు అందిస్తున్న స్నాక్స్ను కలెక్టర్ పరిశీలించారు.పాఠశాల సందర్శన సందర్భంగా జిల్లా కలెక్టర్ పదో తరగతి విద్యార్థుల హిందీ, ఇంగ్లీషు, గణితం తదితర సబ్జెక్టుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి పదో



తరగతిలో ఉత్తీర్ణత సాధిం చాలని, లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిరంతరం శ్రమిం చాలని సూచిం చారు. ఉపాధ్యా యులు విద్యార్థు లపై ప్రత్యేక శ్రద్ధ వహించి, పా ఠ్యాంశాలను సులభం గా అర్థమ య్యేలా బోధిస్తూ వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయా లని కలెక్టర్ ఆదేశించారు. ఆయా సబ్జెక్టు లలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో బోధన చేయాలని సూచిం చారు. విద్యార్థులకు సా యంత్రం అందిస్తున్న స్నాక్స్ నాణ్యత, పంపిణీ విధానాన్ని పరిశీలించి,



పోషకాహార ప్రమాణా లు పాటించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రంగయ్య నాయుడు, జిల్లా ఉద్యా నవన అధికారి శ్రీని వాసరావు, స్టాటిస్టికల్ ఆఫీసర్ వేణుగోపాల్, పాఠశాల ప్రాధానోపాధ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు సిద్ధం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో భద్రకాళి మాఢవీధుల కాలనీవాసులు, అధికారులతో కలెక్టర్ సమీక్ష



హనుమకొండ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ సూర్య: భద్రకాళి మాఢవీధుల నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి మాడవీధుల నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న కుటుంబాలతో డబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కుడా, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండ్లు కోల్పోతున్న వారు తమ అభిప్రాయాలను కలెక్టర్ కు తెలియజేశారు. ఇండ్లు కోల్పోతున్న తమకు మరొకచోట ఇండ్లు ఇవ్వాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రస్తుతం భద్రకాళి మాఢవీధుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, సహకరిస్తున్నందుకు కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలిపారు. ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరపున ప్రయోజనాలను కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, మైనింగ్ ఏడి రవిశంకర్, జి డబ్ల్యూ ఎం సి కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, జీడబ్ల్యుఎంసీ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఇతర అధికారులతో పాటు మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, ఇండ్ల నివాసులు పాల్గొన్నారు.

## పురపాలక ఎన్నికల విధుల సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ శర్మ




భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్: పురపాలక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి సంబంధించిన రెండో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేస్తూ టి-పోల్ పోర్టల్ ద్వారా ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. ఇందులో ప్రిసైడింగ్ అధికారులు 104 మంది, ఏపిఓలు 104 మంది, ఓపిఓలు 312 మందికి ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు వివరించారు.భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు సంబంధించి మొత్తం 86 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ నా పుట్టినిల్లు అభివృద్ధి నా బాధ్యత

### 50 కోట్ల నిధులతో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాం

### గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

### వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 05,మేజర్ (సూర్య):స్టేషన్ ఘనపూర్ తనకు పుట్టినిల్లు లాంటిదని ఈ నియోజకవర్గాన్నిఅభివృద్ధి చేసే బాధ్యత తనదని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.గురువారంస్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్ లోని 6,7,8,9 వార్డులలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఇంటింటికి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో వరంగల్ ఎంపీ మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్కు మున్సిపాలిటీ రావడంతో అభివృద్ధి మహర్దశ ప్రారంభమైందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎన్నికైన తరువాతనే స్టేషన్ ఘనపూర్కు మున్సిపాలిటీ సాధ్యమైందని గుర్తు చేశారు. మున్సిపాలిటీ ఏర్పడిన వెంటనే 50 కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు ప్రారంభించారని తెలిపారు. ఈ 50 కోట్ల నిధులు అవినీతిపరుల చేతుల్లో ఉండాలా లేక అభివృద్ధి చేసే నాయకుల చేతుల్లో ఉండాలా అనేది ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు.



గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ పట్టణ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.పేద వర్గాల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ పనిచేస్తోందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ అభివృద్ధినే తన ధ్యేయంగా చేసుకుని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తన ఎంపీ నిధుల నుంచి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి రూ.3 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మున్సిపాలిటీ పరిధిలో మరో 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో 18 వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు అభ్యర్థి కనకం రమేష్, 7వ వార్డు అభ్యర్థి అన్నెపు సుమలతకుమార్, 8వ వార్డు అభ్యర్థి చాతర బోయిన సత్యనారాయణ, 9వ వార్డు అభ్యర్థి సొదరపల్లి సంపత్ రాజ్, జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య-శిరీష్ రెడ్డి, ఇంచార్జీలు అన్నం బ్రహ్మారెడ్డి, తీగల కరుణాకర్, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, మాజీ మార్కెట్ డైరెక్టర్ మాదిరెడ్డి రాఘవరెడ్డి, వార్డు అబ్జర్వర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దాం పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం



### పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వలన పరకాల పట్టణం అభివృద్ధి వెనకబడిపోయింది

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### 14,15 మరియు 22వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రచారాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే రేవూరి

పరకాల, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా రియాజ్, మాజీ ఎమ్మెల్యే





మొలుగూరి బిక్షపతి తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం 14వ,15వ మరియు 22వ వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని, పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల పరకాల పట్టణ అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని,ఒక ప్రత్యేకమైన డీపిఆర్ వ్యవస్థతో పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. పరకాల పట్టణాన్ని విద్యా కేంద్రం అభివృద్ధి చేస్తున్నామని అందులో భాగంగానే యంగ్ ఇండియా అంటే గ్రేటెడ్ స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,టాస్క్ మరియు సెట్విన్ ద్వారా శిక్షణ ఇప్పించుట,రాజీవ్ యువ వికాస పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశములు, పరకాల మహిళా డైరీ,ప్రభుత్వ ఆసుపత్రి, త్రాగునీటి కోసం వాటర్ ట్యాంక్ తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో వివిధ వార్డు ప్రజలు స్థానికులుపాల్గొన్నారు

## ఆదమరిస్తే అంతే....

### ప్రమాదకరంగా మారిన చెట్టు కొమ్మ

మంగపేట, ఫిబ్రవరి 5, సూర్య (మేజర్ న్యూస్):మండలంలోని చుంచుపల్లి, మల్లూరుకు మధ్యలో ఓ చెట్టుకొమ్మ ప్రమాద కరంగా మారింది. ఏటూరునాగారం బూర్గంపహాడ్ ప్రధాన రహదారికి పక్కనే ఉన్న చెట్టు కొమ్మ రోడ్డుకు అంచునే ప్రమాద కరంగా దర్శనం ఇస్తుండటంతో రాత్రి సమయంలో ఆదమరిస్తే ద్విచక్ర వాహన దారులతో పాటు ఇతర వాహనాలకు సైతం ప్రమాదం వాటిల్లుతుందని పలువురు వాహనదారులు అంటున్నారు. గతంలో ప్రధాన రహదారి పై చెట్టు కొమ్మ విరిగి పడితే సంబంధిత అధికారులు తొలగించారు. కానీ కొమ్మ బేరడుతో ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది. దీని వల్ల వాహన దారులకు ప్రమాదం జరిగే పరిస్థితి నెలకొంటుందని. వెంటనే గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి దీనిని తొలగించాలని వాహన దారులు కోరుతున్నారు.





## జన నేతకు కన్నీటి వీడ్కోలు

### జన సందోహం నడుమ మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి అంతిమ యాత్ర



మల్హార్, ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్ సూర్య : మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి అంతిమ యాత్ర గురువారం మంథని పట్టణం నుండి ముత్తారం మండలంలోని సీతంపేటలో ఉన్న తన ఫాం హౌస్ వరకు కొనసాగగా ఈ అంతిమయాత్రలో మల్హార్ రావు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాళేశ్వరం దేవస్థానం మాజీ డైరెక్టర్ బండి రాజయ్య, తెలంగాణ ఉద్యమ కారులు ముడితనపెల్లి ప్రభాకర్, షేక్ చాంద్ పాష, చొప్పరి రాజు, మీనుగు నాగేష్, తోకల గణేష్ తదితరులు పాల్గొని కన్నీటి జోహార్లు తెలిపుతూ పాడె మోసి జన నేతకు తుది విడ్కోలు పలికారు. నిజాయితీ, నిబద్దత, నిస్వార్థానికి నిలువుటద్దం చందుపట్ల రాంరెడ్డి అని కొనియాడారు. ఎమ్మెల్యే పదవికి, శాసనసభకే వన్నెతెచ్చిన ప్రజా నాయకుడు రామ్ రెడ్డి అని నిస్వార్ధంగా ఎలాంటి అవినీతికి, అక్రమాలకు చోటు లేకుండా పదవీ బాధ్యతలు నిర్వహించి నిరంతరం ప్రజల కోసం, రైతు సమస్యల పరిష్కారం కోసం, విద్యుత్, సాగునీరు త్రాగునీరు కోసం, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విశేషంగా కృషిచేసి మంథని నియోజకవర్గంలో ప్రజల మనిషిగా పేరుందారని కొనియాడుతూ ఘన నివాళులర్పించారు. స్వర్గీయ రాంరెడ్డి సార్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



చిట్యాల, ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్: మండలంలోని అందుకుతండ గుంటూరు పల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాల సభ్యులను గురువారం మాజీ జడ్పిటిసి గొర్రె సాగర్ పరామర్శించి ఓదార్చారు. మండలంలోని అందుగుతండ గ్రామానికి చెందిన భనోత్ మంగ్తీ నాయక్, కటకం లలిత, గుటూరుపల్లి గ్రామానికి చెందిన నిమ్మగడ్డ కార్తీక్ లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం మృతుల కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, సీనియర్ నాయకులు కూర మహిపాల్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు దాసరి తిరుపతి, అప్పారావు, భూక్య మోహన్ నాయక్, పిల్లల సదయ్య, భూక్య సమ్మయ్య, లౌవుడ్య రాకేష్ నాయక్, సురేందర్, శిలావత్ రాజు, పింకు, పాల్గొన్నారు.



# 3వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి పంచగిరి సృజన సుమంత్ను భారీ మెజారిటీతో గెలిపించాలి



## పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో గురువారం పరకాల పట్టణంలోని 3వ వార్డులో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ అభ్యర్థి పంచగిరి సృజన సుమంత్ ను కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పరకాల పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పాలనలో పరకాల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ న్యాయ సంరక్షణ మద్దతు కేంద్రం ప్రారంభం




పర్వతగిరి (ఫిబ్రవరి 5) సూర్య న్యూస్: పర్వతగిరి మండలం పెద్ద తండా గ్రామ పంచాయతీ నందు వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలోని పేదలు మరియు వెనుకబడిన వర్గాలకు సులభంగా అందుబాటులో ఉండే చట్టపరమైన సహాయాన్ని అందించడానికి, న్యాయం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలన్న రాజ్యాంగ ఆశయాన్ని గ్రామస్థాయికి తీసుకురావడమే ఈ కేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.భారత రాజ్యాంగం ప్రతి పౌరునికీ సమాన న్యాయం కల్పించాలనే లక్ష్యంతో రూపొందించబడింది. కానీ చాలా సార్లు పేదలు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, కార్మికులు, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు న్యాయ వ్యవస్థకు దూరంగా ఉండిపోతున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికే జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ దేశవ్యాప్తంగా అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోంది అని తెలిపారు. ప్రజలతో న్యాయ వ్యవస్థ నేరుగా మాట్లాడటం, కోర్టులు ప్రజల వద్దకు రావడమే ఈ కార్యక్రమం యొక్క సారాంశం అని అన్నారు. న్యాయంపై ఉన్న భయం, అపోహలు తొలగించి, ప్రజలకు వారి హక్కులు, బాధ్యతలు తెలియజేయడమే న్యాయ సేవాధికార సంస్థల యొక్క లక్ష్యం అని తెలిపారు .ఈ గ్రామ న్యాయ సంరక్షణ మరియు మద్దతు కేంద్రం ద్వారా ఉచిత న్యాయ సహాయం గురించి, కుటుంబ, భూ, కార్మిక, గృహ హింస, మహిళలు మరియు పిల్లల హక్కులపై మార్గదర్శకత్వం, లోక్ అదాలత్లు, మధ్యవర్తిత్వం వంటి సులభ పరిష్కార మార్గాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన గ్రామస్థాయిలోనే అందించబడతాయి అని వివరించారు. ఈ కేంద్రం ద్వారా చిన్న సమస్యలు పెద్ద వివాదాలుగా మారకుండా ముందే పరిష్కారం పొందే అవకాశం లభిస్తుంది.కావున ప్రజలు,ఈ కేంద్రాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, తమ సమస్యలను భయపడకుండా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, పర్వతగిరి మండల తహసిల్దార్ వెంకటస్వామి, పెద్దతండ గ్రామ సర్పంచి భూక్య సుశీల, సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, ఛీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, పారా లీగల్ వాలంటీర్ యస్.రవళిక, ఆర్.ఐ. బి.కస్నా, పంచాయతీ కార్యదర్శి రాజు, పెద్ద తండావాసులు పాల్గొన్నారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ను నిర్వహించే పారా లీగల్ వాలంటీర్ రవళిక ప్రతీ శనివారం ప్రజలకు న్యాయ సేవలను అందిస్తారని, న్యాయ సలహా మరియు నోటీసులు, ప్రత్యుత్తరాలు, దరఖాస్తులు, పిటిషన్లను రూపొందించడంలో సహాయం చేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు.



## బాధితులకు మొబైల్ ఫోన్లను అందజేత

చిట్యాల, ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్: ఆధునిక సాంకేతిక తో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి, గురువారం నలుగురు బాధితులకు ఎస్సై శ్రావణ్ కుమార్ అందజేశారు.మండలంలోని నవాబుపేట కైలాపూర్ శివారు శాంతినగర్ గ్రామానికి చెందిన బాధితులు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సిఈఐఆర్ పోర్టల్ కానిస్టేబుల్ లాల్ సింగ్, ఫోన్ల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి ట్రాక్ చేశారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై బాధితులైన నవాబుపేట గ్రామానికి చెందిన సర్వ శరత్ కుమార్, అనుప మహేష్, దువ్వల ప్రవీణ్, కైలాపూర్ గ్రామ పంచాయతీ శివారు శాంతినగర్ కు చెందినమేకల గణేష్ లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే పోలీస్ స్టేషన్ లో సిఈఐఆర్ పోర్టల్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యాధునిక టెక్నాలజీతో మొబైల్ ఫోన్లను సులభంగా గుర్తించవచ్చని ఆయన తెలిపారు. ఎవరికైనా ఇతరుల మొబైల్ ఫోన్ లు దొరికితే వెంటనే పోలీసులకు అప్పగించాలని, వాటిని అక్రమంగా వినియోగించడం నేరమని హెచ్చరించారు.

# చెక్ పోస్టులను తనిఖీ చేసిన ఈస్ట్ జోన్ డిసిపి



పరకాల, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపాలిటీ ఎన్నికలను పురస్కరించుకొని పరకాల పట్టణ మున్సిపల్ సరిహద్దుల్లో స్టాటిక్ సర్వ లైన్స్ టీంలతో ఏర్పాటు చేసిన హన్మకొండ, హుజురాబాద్,చలివాగు బ్రిడ్జ్ వెల్లంపల్లి మార్గాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టులను ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న తీరుపై డీసీపీ చెక్ పోస్ట్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తనిఖీ కేంద్రాల్లో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. డీసీపీ వెంట పరకాల ఏసీపీ సతీష్ బాబు, ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమారు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా దౌడు రమేష్

గణపురం రూరల్, ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల ఆర్.ఎం.పి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు గా మైలారం గ్రామానికి చెందిన దౌడ్. రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం గణపురం మండల కేంద్రంలోని రాజ రాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్. రాష్ట్ర ఉపాధ్యక్షులు. గుంటోజు వెంకట్ నారాయణ. రాష్ట్ర నాయకులు వైనాల వెంకటేశ్వర్లు. జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ. ఎథిక్స్ కమిటీ చైర్మన్ కూతురు రమణ. ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి గా పప్పుల. సుధాకర్. ఉపాధ్యక్షులుగా ఎండి అజ్మత్. నటరాజ్. కోశాధికారిగా ఎండి అన్వర్ పాషా. గౌరవ అధ్యక్షులుగా నడిగోటి. రాములు. ప్రచార కార్యదర్శిగా సాంబశివుడు. అధికార ప్రతినిధిగా శ్రీధర్. సహాయ కార్యదర్శిగా సతీష్. మహిళా అధ్యక్షురాలుగా సంధ్య. స్టీరింగ్ కమిటీ చైర్మన్ గా నగేష్. ఈసీ నెంబర్ లుగా శివకుమార్. రఘుపతి. అంజి. భాస్కర్. శ్రీనివాస్. ధనంజయ. నాగరాజు. రమేష్ లను ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని సంఘం కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష, సిపిఎస్ పెన్షన్ రద్దు చేయాలి

### పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

### సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలి

### ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించిన ఎస్టీయు నాయకులు




ఏటూరునాగారం,ఫిబ్రవరి 5,మేజర్ న్యూస్ సూర్య: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష ,సిపిఎస్ పెన్షన్ రద్దు చేయాలని,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని ఢిల్లీ లోనీ జంతర్ మంతర్ వద్ద ఎస్టియు టీఎస్ ములుగు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి సిరుప సతీష్ కుమార్, మంచర్ల టవివీరభద్రం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. గురువారం ఏఐఎస్ టీఎఫ్ పిలుపుమేరకు డిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఎస్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు సిరుప సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్టియు (స్టేట్ టీచర్స్ యూనియన్) తెలంగాణ రాష్ట్ర సంఘం జాతీయ స్థాయిలో ఢిల్లీలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షల రద్దు, సిపిఎస్ పెన్షన్ ను రద్దుచేసి ఉపాధ్యాయులకు ఆర్థిక భరోసానిచ్చే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దేశ రాజధాని ఢిల్లీలో ధర్నా చేపట్టామన్నారు. రాష్ట్రంలో విద్యారంగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై డిమాండ్స్ తో కూడిన వాయిస్ జాతీయ మీడియాకు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సంఘం అకడమిక్ కన్వీనర్ సోలం క్రిష్ణయ్య,జిల్లా ఆర్థిక కార్యదర్శి పోరిక శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు జన్ను శ్యామ్సన్,ములుగు మండల అధ్యక్షుడు మహ్మద్ హమీద్, ఏటూరునాగారం మండల అధ్యక్షుడు అడప రాజేందర్, గోవిందరావు పేట మండల అధ్యక్షులు బానోత్ విజయ్,మంగ పేట మండల అధ్యక్షులు తేజావత్ సుక్య,తాడ్వాయి మండల ప్రధాన కార్యదర్శి రసపుత్ రాజ్ కుమార్,గోద రవీందర్ రెడ్డి,పోతు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.






## కోటగుళ్ళు శివరాత్రి మహోత్సవాలకు సహాయ సహకారాలు అందజేస్తాం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు క్యాంపు కార్యాలయంలో శివరాత్రి మహోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ

గణపురం: రూరల్ ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్ సూర్య : ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఈనెల 15 ఆదివారం నిర్వహించే శివరాత్రి మహోత్సవాలకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమ గోడపత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15, 16 ,17 తేదీల్లో నిర్వహించే కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి , గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, చెల్పూర్ సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి, రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా, లింగంపల్లి వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.



# జడ్పీఎస్ వెంకటాపురం విద్యార్థులకు డిఎన్ఆర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చేయూత

### ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 5 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం జడ్పీ హెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు డిఎన్ఆర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చేయూత ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు డిఎన్ఆర్ ( డిఎన్ఆర్) ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ను గురువారం పంపిణీ చేశారు. రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ట్రస్ట్ వారు ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవివి. సత్యనారాయణ మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారికి నాణ్యమైన స్టడీ మెటీరియల్ను ఉచితంగా అందజేసిన డిఎన్ఆర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పరీక్షల సమయంలో ఈ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నటువంటి 137 విద్యార్థులకు 2800 రూపాయల గల స్టడీ మెటీరియల్ ప్రతి ఒక్క విద్యార్థికి అందజేయడం జరిగింది.దీనిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ: పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యనందించడంలో మా ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుంది. పదవ తరగతి అనేది విద్యార్థుల జీవితంలో కీలకమైన మలుపు. సరైన వనరులు లేక ఏ విద్యార్థి చదువులో వెనుకబడకూడదనే లక్ష్యంతో ఈ మెటీరియల్ పంపిణీ చేశాము. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి శ్రీనివాస్, జై సుజాత, బి జయరాం, గంగా , చెల్లెమ్మ , సిహెచ్ శేష నరసింహారావు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు పుస్తకాలు అందుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు డిఎన్ఆర్ ( డిఎన్ఆర్) ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ను గురువారం పంపిణీ చేశారు. రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ట్రస్ట్ వారు ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవివి. సత్యనారాయణ మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారికి నాణ్యమైన స్టడీ మెటీరియల్ను ఉచితంగా అందజేసిన డిఎన్ఆర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పరీక్షల సమయంలో ఈ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా



ఉంటుందని, ఈ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నటువంటి 137 విద్యార్థులకు 2800 రూపాయల గల స్టడీ మెటీరియల్ ప్రతి ఒక్క విద్యార్థికి అందజేయడం జరిగింది.దీనిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ: పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యనందించడంలో మా ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుంది. పదవ తరగతి అనేది విద్యార్థుల జీవితంలో కీలకమైన మలుపు. సరైన వనరులు లేక ఏ విద్యార్థి చదువులో వెనుకబడకూడదనే లక్ష్యంతో ఈ మెటీరియల్ పంపిణీ చేశాము. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి శ్రీనివాస్, జై సుజాత, బి జయరాం, గంగా , చెల్లెమ్మ , సిహెచ్ శేష నరసింహారావు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు పుస్తకాలు అందుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

# మంత్రి కొండాకు వినతి పత్రం అందజేత



### 40 వ డివిజన్ లో అభివృద్ధి పనులు చేపట్టాలని వినతి

వరంగల్ ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్(సూర్య)నగరంలోని 40వ డివిజన్ లో పలు అభివృద్ధి పనుల కోసం అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కు 40వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గడ్డం యుగేందర్ గౌడ్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భం గా జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం యుగేందర్ గౌడ్ మాట్లాడుతూ హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని,అలాగే పద్మావతి కళాశాల పక్కనుండి హిందూ స్మశాన వాటిక ముందు నుండి ఠాగూర్ విద్యామందిరం వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.ఇదే ఇదే విషయమై మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్ర మంలో మీసాల ప్రకాష్,మీర్జా అత్తర్ మోయిన్,కందికొండ రమేష్,పసునూరి రాజు,పసునూరి రమేష్,సంపత్,చీర మోహన్,ఆనందం,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

### 18వ వార్డు అభ్యర్థి పొన్న రవి

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 05 ,మేజర్ న్యూస్ (సూర్య):ఈ నెల 11 న జరిగే మున్సిపాలిటీలో ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్న రవి గురువారం ఆ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వాహించారు.ఈ సందర్భంగా తనకు ఒక్క అవకాశం ఇస్తే వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఓటర్లతో అన్నారు. వార్డు ప్రజలే తనకు దేవుళ్ళని వారికీ ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి పాటుపడుతనని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి ఒక సేవకునిగా పనిచేస్తానని అన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు.

# ఉదారత చాటుకున్న అల్లం బాలకిషోర్ రెడ్డి

### వైద్య విద్యార్థినికి రూ.50వేల ఆర్థిక సహాయం

### కోర్సు పూర్తయ్యేవరకు ఏబిఆర్ ట్రస్ట్ ద్వారా సాయం

గీసుగొండ పిబ్రవరి 05 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన యంబిబిఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న నిరుపేద దళిత వైద్య విదార్థిని నమిండ్ల సుష్మ స్వరాజ్ కు ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లం బాలకిషోర్ రెడ్డి అండగా నిలిచారు.ఇప్పటికే గత సంవత్సరం వైద్య విద్యకు ఏబిఆర్ ట్రస్టు నుండి రూ.50 వేలు సహాయం చేయగా ఈ ఏడాది రెండవ విడత కాలేజ్ ఫీజు నిమిత్తం ఏబిఆర్ ట్రస్ట్ ద్వారా మరో రూ.50 వేలను అందించి ఉదారత చాటుకన్నారు.ఈ ఆర్థిక సహాయాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ విద్యార్థిని తల్లిదండ్రులకు అందచేశారు.ఈ సందర్భంగా వీరగోని రాజ్ కుమార్ మాట్లాడుతూ సుష్మ స్వరాజ్ ఎంబీబి యస్ పూర్తి అయ్యే వరకు ప్రతి ఏడాది విద్యార్థికి ఏపీఆర్ ట్రస్టు ద్వారా ఆర్థికంగా సహాయాన్ని అందిస్తామని విద్యార్థి తల్లిదండ్రులు రవి సునీతలకు భరోసా కల్పించారు.అలాగే గ్రామానికి చెందిన ఆరెల్లి రాజు,కత్తి అమృతమ్మ లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందచేశారు.కూలీ పనులకు వెళ్లి గాయపడిన పాకాల సాంబయ్యను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు.ఈ కార్యక్రమములో



గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ గోనె మల్లా రెడ్డి,వేల్పుల మమత సురేష్,నమిండ్ల రవి,సునీత, బోడ హరి,రేవంత్ రాథోడ్,రాజేష్,భిక్షపతి,వార్డు సభ్యులు బొల్లి భాస్కర్,మాజీ వార్డు సభ్యులు కత్తి రాజేంద్ర ప్రసాద్, ఏరుకొండ పద్మ,మర్రి కుమార స్వామి,గండు రాజు,కోల సునీల్, కూనూర్ వీర భద్రం,బొల్లి ప్రభాకర్, బత్తినీ భాస్కర్,కార్తీక్, సాయి క్రిష్ణ,సునీల్,శ్రీధర్, క్రాంతి తదితరులు పాల్గన్నారు.

# కరాటె తో ఆత్మస్థైర్యం...

### ఏటూరునాగారం ఎస్ఐ రాజ్ కుమార్

### జాతీయ స్థాయి కరాటేకు ఎంపికైన ఏటూరునాగారం విద్యార్థులు




ఏటూరునాగారం,ఫిబ్రవరి 5,మేజర్ న్యూస్ సూర్య: కరాటేతో బాలికలకు ఆత్మస్థైర్యం పెరుగుతుందని స్థానిక ఎస్సై రాజ్కుమార్, జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ మానిటరింగ్ అధికారి శ్యాముందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన ఏటూరునాగారం జెడ్పీహెచ్ఎస్లో పదో తరగతి చదువుతున్న అలువాల విఘ్నశ్రీ, తొమ్మిదవ తరగతి చదువుతున్న వసంత విశాల్ సాయి లను ఎస్సై, ఎంపీడీఓ, ఎంఈఓలు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం హైదరాబాద్లోని సరూర్ నగర్ ఇండో స్టేడియంలో రాష్ట్ర స్థాయిక కరాటే ఛాంపియిన్ పోటీలు నిర్వహించిన నేపథ్యంలో ఏటూరునాగారం కు చెందిన విఘ్నశ్రీ,వసంత విశాల్ సాయి గోల్డ్మెడల్ సాధించారన్నారు. వారిని తోటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. నేటి సమాజంలో బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ప్రతి ఒక్క బాలికకు కరాటే, కుంగ్ఫూ, బాక్సింగ్ వంటివి నేర్పించాలని,బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. విద్యార్థులను ఉన్నత చదువులకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఏకాగ్రత, క్రమశిక్షణతో ఉండాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులు గౌరవంగా నడుచుకోవాలని కోరారు. మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని,ఎవరైనా పాఠశాలలో ఆకతాయి వేషాలు వేస్తే వారికి సరైన పద్ధతిలో చర్యలుంటాయన్నారు.కార్యక్రమంలో డీటీ రాహుల్, వార్డు సభ్యులు రాజు, మధు, రామకష్ణ,ఎంపీడీఓ శ్రీనివాస్,ఎంఈఓ కొయ్యడ మల్లయ్య, ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, కరాటే మాస్టర్లు అబ్బు,హుస్సేన్,అథ్లెటిక్స్ కోచ్ కరిష్మా,పీఈటీలు రవి,వెంకన్న,రమేష్, స్వరూప,పద్మశ్రీ, ప్రెస్క్లబ్ ప్రధాన కార్యదర్శి అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# గాయపడిన దుప్పిని కాపాడిన ఎంఈఓ శ్రీనివాస్



ములుగు, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ సూర్య : ఏటూరునాగారం నుంచి కమలాపురం వెళ్లే మార్గంలో దుప్పుల గుంపు రోడ్డును దాటుతున్న సమయంలో ఇసుక లారీ ఢీకొనడంతో ఒక దుప్పి తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో పడిపోయింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న తాడ్వాయి మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్ ఈ ఘటనను గమనించి స్పందించారు. సృజన్, రాంబాబు సహా మరికొందరి సహకారంతో దుప్పికి ప్రాథమిక చికిత్స అందించి, అనంతరం బైపై ఏటూరునాగారం ఫారెస్ట్ కార్యాలయానికి తరలించి పశు వైద్యాధికారి ద్వారా చికిత్స చేయించారు. అనంతరం దుప్పిని అటవీ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ వన్యప్రాణులు అడవికి ఆభరణాల వంటివని, వాటిని కాపాడుకున్నప్పుడే జీవ వైవిధ్యం సమతుల్యంగా ఉండి మానవ మనుగడ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సృజన్, రామన్నగూడెం రాంబాబు, దయానంద్ బీట్ ఆఫీసర్, అబ్దుల్ రెహ్మాన్ (ఎఫ్ఆర్ఓ), డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నారాయణతో పాటు బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు రైతులకు చట్టాలపై అవగాహన సమావేశం

చిట్యాల, ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు రైతు చట్టాలపై మండల కేంద్రం లోని రైతు వేదికలో అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ చిర్ర సన్నీ తెలిపారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఏనిమిది గంటలకు మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో రైతు చట్టాలు, రైతు సంఘం ప్రయోజనాల కోసం సంక్షేమ పథకాలు మొదలైన వాటిపై చట్ట పరమైన అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అవగాహన సమావేశానికి జిల్లా లీగల్ సెల్ అథారిటీ జడ్జి పాల్గొంటారని మండలంలోని రైతులు అవకాశాన్ని వినియోగించుకొని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాయి

## - సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వంగాల రవీందర్
## - రైతులకు ఉచిత కూరగాయల మొక్కల పంపిణీ



నెల్లికుదురు ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్(సూర్య) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభివృద్ధి కోసం ప్రవేశపెడుతున్న పథకాల గురించి ప్రతి ఒక్క రైతుకు అవగాహన కల్పించి,లబ్ధి పొందేలా చేయడమే ముఖ్య ఉద్దేశమనిసంస్థ జిల్లా కోఆర్డినేటర్ వంగాల రవీందర్ అన్నారు. గురువారం మండలంలోని రామన్నగూడెం, రాజుల కొత్తపెల్లి,చిన్న ముప్పారం, శ్రీరామగిరి గ్రామాలలో గత ఐదు సంవత్సరాలుగా ప్రైమర్క్ కాటన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలోపత్తి సాగుచేస్తున్న 20 మంది మహిళలకుజిల్లా ఉద్యానవన శాఖ సౌజన్యంతోహక్దర్షక్ సంస్థ ఉచితంగా టమాట, వంకాయ, పచ్చిమిర్చిమొక్కలను పంపిణీ చేశారు. అనంతరం హక్దర్షక్ సంస్థ వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి పథకాలతో ప్రతి ఒక్కరైతులకులబ్ది పొందేలా 4,000 మంది మహిళా రైతులతోఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని,ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ఆధార్ బ్యాంకు సీడింగ్ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మండలంలో ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సంస్థహెద్ది చీకటి సంధ్యారాణి, ఉష,లబ్ధిదారులుబండి రాధిక,పాశం సుభద్ర, ఆవారి సరిత,గండ్ల మమత, తూటి మాధవి, మహమ్మద్,అమేద,గుగులోతు రాజన్న, గుగులోతు హరిలాల్,లక్ష్మిగ్రామస్తులు పాల్గొన్నారు.

# జనగామ మున్సిపల్ ఎన్నికలలో జోరు పెంచిన కాంగ్రెస్

## - ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షురాలు ధన్వంతి

జనగామ జిల్లా సూర్యా ప్రతినిధి ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్): జనగామ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచార కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జనగామ పట్టణంలోని 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మూడ్ లక్ష్మణ్ నాయక్ మరియు 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామగళ్ల విజయ్ కుమార్ తరుపున డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలుసుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి



గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, పట్టణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పట్టణ మరియు జిల్లా స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

ఇనుగుర్తి, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యర్థిస్తున్న విద్యార్థుల అవసరాలను తెలుసుకున్న చీన్య తండా సర్పంచ్ జాటోత్ హరిచంద్ నాయక్ విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు మరియు గ్లాసులను తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి హెడ్మాస్టర్ వీరన్న ఆధ్వర్యంలో విద్యార్థులకు అందించారు. గ్రామ అభివృద్ధి మరియు విద్యార్థుల బాగు కోసం కృషి చేస్తున్న సర్పంచ్ హరిచంద్ నాయక్ ను ఇనుగుర్తి 11వ వార్డు సభ్యురాలు ఎండి నూర్జహాన్ రహీం శాలువాతో సత్కరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డిని కూడా శాలువాతో సత్కరించారు. అంతేగాక తన సొంత ఖర్చులతో విద్యార్థులకు చికెన్ కూరతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని జాటోత్ హరిచంద్ నాయక్ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ..



కేసముద్రం,ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, తాళ్లపూసపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తపస్ (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య,పాఠశాల ఉపాధ్యాయ బృందం, తపస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ, కేసముద్రం మండల తపస్ అధ్యక్షులు మండల రాజు పాల్గొన్నారు.

# తాత కోసం మేము సైతం

## - మా తాతయ్యను గెలిపించండి



జనగామ టౌన్ సూర్య ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్: జనగామ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం బలపరిచిన 27వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఈగం శ్రీనివాస్ గెలుపు కొరకు కుటుంబ సభ్యులు చిన్నారులు సైతం పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగం శ్రీనివాస్ మాట్లాడుతూ వార్డులో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి వారి కష్టసుఖాలు తెలుసుకొని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్స్ నీతిగా నిజాయితీగా అందేలా కృషి చేస్తానని అన్నారు. నాకు పదవి ముఖ్యం కాదు.వార్డు అభివృద్ధి నా లక్ష్యం. ప్రజాసేవే నా కర్తవ్యం అని హామీ ఇచ్చారు. అవసరమైన చోట సీసీ రోడ్లు డ్రైనేజీలు మంజూరు చేయిస్తానని అన్నారు. మీ ఆశీర్వాదమే నా బలం. ప్రశ్నించే గొంతుకకు మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్క ఓటర్ను పేరుపేరునా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మనుమడు వేదాన్ష్. మనుమరాలు మనస్విని. సతీమణి ఈశ్వరమ్మ. పుత్రుడు సోమేష్.కోడలు లక్ష్మీ స్రవంతిక లు పాల్గొన్నారు.

# తోటి స్నేహితునికి అండగా నిలిచినా బాల్య మిత్రులు



కొడకండ్ల,పిబ్రవరి 5 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలంలో మొశీద్రాయిగ్రామం లోని మాజీ సర్పంచ్ అయినటువంటి దౌపాటి నరసయ్య ఇటవల మృతి చెందిన విషయం తెలుసుకోని, మద్రి సుధాకర్ 25 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ మాల సంఘం నాయకులు హాజరు కావడం జరిగింది.

# తిరుమలగిరిలో వాసన్ ఐకేర్ వారి ఉచిత కంటి పరీక్ష

- సర్వేంద్రియాణాం నయనం ప్రధానం
- నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవిందర్ గౌడ్



ఆత్మకూరు ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ (సూర్య): గురువారం తిరుమలగిరి గ్రామ పంచాయతీ నందు లివాసన్ ఐ కేర్ వారి సౌజన్యంతో తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ పరకాల నియోజకవర్గం అధ్యక్షులు-మాజీ పాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ , బూర దేవేంద్ర రాజేందర్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏరుకొండ రవీందర్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి , కుడా చైర్మన్ అండ్ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకటరమణారెడ్డి ల ఆదేశానుసారం సేవా కార్యక్రమాల్లో భాగంగా తిరుమలగిరి గ్రామ ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించుటకు విచ్చేసిన వాసన్ ఐ కేర్ హాస్పిటల్ హనుమకొండ వారికీ కృతజ్ఞతలు. మానవ శరీరంలో అతి ముఖ్యమైనది కంటి చూపు సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారు పెద్దలు. కావున వృద్ధులు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం బూర దేవేంద్ర -రాజేందర్ మాట్లాడుతూ వృద్ధులు, విద్యార్థులు కంటి చూపుపై అశ్రద్ధ వహించరాదన్నారు. వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారు క్యాంపు ద్వారా వచ్చిన ప్రతి ఒక్కరికి ఉచితంగా ఓపి చూడడమే కాకుండా కంటి అద్దాలపై రాయితీ ఇస్తూ ఉచిత కంటి శస్త్రచికిత్సలను చేయడం నిజంగా అభినందించాల్సిన విషయం. ఈ కార్యక్రమంలో బొచ్చు చందర్ తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి రవి, చందర్ మరియు వాసన్ఐ కేర్ హాస్పిటల్ సిబ్బంది అనిశెట్టి చేతన్ కుమార్, వినయ్, లావణ్య పాల్గొన్నారు.

# స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీలో

# కాంగ్రెస్ శ్రేణుల సమరశంఖం

- 1, 11, 12 వార్డుల ముఖ్య నేతలతో కీలక సమావేశం
- రూ. 50 కోట్ల అభివృద్ధి పనులే కాంగ్రెస్ విజయానికి నాంది
- స్టేషన్ ఘన్‌పూర్ సన్నాహక సమావేశంలో మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి



లింగాలఘణపూర్ ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ (సూర్య) : స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వం ముమ్మరమైంది. గురువారం మున్సిపల్ కేంద్రంలోని 1, 11, 12 వార్డుల్లో మాజీ జడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల ముఖ్య నేతలు మరియు కార్యకర్తలతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించి, ఎన్నికల వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ : మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీ కడియం శ్రీహరి మరియు ఎంపీ కడియం కావ్య నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను (కడియం మార్క్) ఇంటింటికీ వెళ్లి వివరించాలని కోరారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం 50 కోట్ల రూపాయల భారీ వ్యయంతో సాగుతున్న అభివృద్ధి పనులే మన గెలుపుకు సోపానాలని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనగాం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు లింగాల ఘనపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కొల్లూరి శివ కుమార్, ఆయా వార్డుల ఎన్నికల సహ ఇంచార్జ్ లు, వార్డు ముఖ్య నేతలు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.





# సూర్య కథనానికి అధికారుల స్పందన



ఇనుగుర్తి, ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్ (సూర్య): మెనూ ప్రకారం విద్యార్థులకు అందని భోజనం అనే శీర్షికతో బుధవారం సూర్య పత్రికలో ప్రచురితమైన వార్తకు జిల్లా షెడ్యూల్ కులాలకు సంబంధించిన అధికారులు స్పందించి సెక్టర్ ఇంచార్జ్ బిక్షపతిని ఎస్సీ బాలుర వసతి గృహంకు తనిఖీ నిమిత్తం గురువారం పంపించారు. ఈ సందర్భంగా ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన సెక్టార్ ఇంచార్జ్ బిక్షపతి విచారణ అనంతరం హాస్టల్ వార్డెన్ పై తగు చర్యలను తీసుకొనటపై పూర్తి నివేదికను జిల్లా షెడ్యూల్ అధికారికి సమర్పించినట్లు తెలిపారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

- డిఎన్ఆర్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం
- ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి





దంతాలపల్లి,ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ములుగు జిల్లాకు చెందిన డిఎన్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్డ ప్రతాపరెడ్డి వారి తండ్రి నరసింహారెడ్డి జ్ఞాపకార్థం శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు ప్రత్యేక స్టడీ మెటీరియల్ అందజేశారు. పాఠశాల లైబ్రరీకి బేసిక్ మ్యాథమెటిక్స్,ఏవన్ బుక్స్ అంద జేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వేణు మాధవరెడ్డి మాట్లా డుతూ డిఎన్ఆర్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకమని, రాబోవు రోజుల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీదేవి, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసులకు చిక్కిన ఇసుక మాఫియా

- ఐదు ట్రాక్టర్లు సీజ్, ఏడుగురుపై కేసు నమోదు



నెల్లికుదురు ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వఅనుమతి లేకుండాఇసుక అక్రమరవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ చిర్ర రమేష్ బాబు అన్నారు. గురువారం మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి ఆకేరువాగునుండి ఇసుక అక్రమ రవాణాచేస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసికేసునమోదు చేసారు. అనంతరం ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూఅక్రమంగా ఇసుక తరలిస్తున్నారనివచ్చినసమాచారం మేరకు తనిఖీలు చేపట్టగాఅక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సేజ్ చేసి ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలుతప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ జనసమితి పార్టీ సంపూర్ణ మద్దతు

## - తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్



నర్సంపేట ఫిబ్రవరి 5,సూర్య (మేజర్ న్యూస్) తెలంగాణ జన సమితి వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వక పోవడం ప్రజల ఆగ్రహానికి గురి అయిందని గుర్తు చేశారు గత పాలనలో గత ప్రభుత్వం తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఉద్యమకారుల కుటుంబాలను పట్టించుకోకుండా కేవలం కుటుంబ దోపిడీతో లక్షల కోట్లు దోపిడీ చేసింది అన్నారు. నాడు ఇచ్చిన హామీలను అమాలు చేయకపోవడంతో నే ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు స్థానిక సంస్థలలో మున్సిపాలిటీలకు అధిక నిధులు ఇచ్చి అభివృద్ధి పరచాలని ఖచ్చితమైన ప్రణాళికలతో పనులన్నీ పూర్తి చేసే విధంగా కృషి చేయాలన్నారు అభివృద్ధి పరచాలని ఖచ్చితమైన ప్రణాళికలతో పనులన్నీ పూర్తి చేసే విధంగా కృషి చేయాలన్నారు టీజేఎస్ రాష్ట్ర కమిటీ నిర్ణయం వరకు వరంగల్ లోని అన్ని మున్సిపాలిటీలలో తెలంగాణ జన సమితి పార్టీ తమ సంపూర్ణ మద్దతు ను కాంగ్రెస్ పార్టీకి ప్రకటించింది అన్నారు తెలంగాణ జన సమితి పార్టీ తమ సంపూర్ణ మద్దతు ను ప్రకటించింది అన్నారు. గత ప్రభుత్వం పాలనలో దగాపడ్డ తెలంగాణ అమరవీరుల కుటుంబాలు తెలంగాణ ఉద్యమకారులు తమ సంపూర్ణమైన మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్ బోనగాని రవీందర్ సాయికుమార్ మహబూబ్ అలీ సందాని గుర్తి సంజీవ గిరిజాల రాజేష్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు ఫుల్.. సమయపాలన నిల్..

## - సమయమైనా కనిపించని కార్యాలయ సిబ్బంది
## - సామాన్య ప్రజలకు తప్పని తిప్పలు



ఇనుగుర్తి, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలానికి చెందిన ప్రజలు పలు సమస్యలపై, వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కోసం, భూభారతి రిజిస్ట్రేషన్ ల కొరకు రోజుల తరబడి తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న వాటిని పరిష్కరించలేకపోయినప్పటికీ కొత్త సమస్యలను, వారి అవసరాలను అధికారులకు చెప్పుకోవడానికి అధికారులు మరియు సిబ్బంది సైతం కూడా సమయానికి కార్యాలయానికి రాకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ కార్యాలయంలో ఖాళీ కుర్చీలతో కూడిన చిత్రాలు సూర్య విలేకరి కెమెరాకు చిక్కాయి. ఉదయం 10:40 నిమిషాలు అవుతున్నప్పటికీ తాహసిల్దార్ కార్యాలయంలో కేవలం ఒక అటెండర్ తప్ప ఏ ఒక్క సిబ్బంది గానీ అధికారులు గానీ సమయానికి రాకపోవడం గమనార్హం. ఈ విషయంపై సంబంధిత అధికారుల్ని వివరణ కోరగా కలెక్టర్ కార్యాలయంలో మీటింగులు, ఎన్నికల విధులలో ఉన్నామని పలు సాకులు చెబుతూ దాటేస్తున్నారు. దీంతో సామాన్య ప్రజలు తమ అవసరాల కోసం వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కొరకు ప్రతిరోజు కార్యాలయం చుట్టూ తిరిగి కార్యాలయంలోనే సాయంత్రం వరకు వేచి ఉండి పని పూర్తవకుండానే ఇంటి బాట పడుతున్నారు. సమయపాలన పాటించని అధికారులు మరియు సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.






# అనారోగ్యంతో యువకుడి ఆత్మహత్య



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 05(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో అనారోగ్య కారణాలతో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొత్తపల్లి కుమార్ (36) గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం తన వ్యవసాయ భూమిలోని చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ రాజు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి తల్లి రాజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రవీంద్రభారతిలో సినీ హీరో జైహింద్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సర్పంచులకు, ఉపసర్పంచులకు సన్మానం



కొడకండ్ల ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గౌడ సర్పంచలకు , ఉపసర్పంచలకు సినీ హీరో జైహింద్ గౌడ్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో గురువారం ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొడకండ్ల మండల కేంద్రం కు చెందిన సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ ను పాపన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో జైహింద్ గౌడ్ సంఘంలా రాష్ట్ర నాయకుల తో కలిసి సన్మానం చేశారు. గౌడన్న లను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పాపన్న వారసత్వం తో బహుజనులు ఏకం చేసి పాలించాలని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బొమ్మగాని విక్రమ్ గౌడ్, పొడిశెట్టి వెంకన్న గౌడ్, కప్పల రంగయ్య గౌడ, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చిన్నారుల చదువుపై ఆరోగ్యం పై చెడు ప్రభావం చూపుతాయి

## - ఎంపీడీవో సింగారపు కుమార్
## - బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి
## - ఎస్సై రమేష్ బాబు



నెల్లికుదురు ఫిబ్రవరి5 మేజర్ న్యూస్(సూర్య) బాల్య వివాహాలు పిల్లలచదువుపై ఆరోగ్యంపై చెడుప్రభావాన్ని చూపుతాయని ఎంపీడీవో సింగారపు కుమార్,బాల్య వివాహాలనిర్మూలనకుప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై రమేష్ బాబు అన్నారు.గురువారం మండల కేంద్రంలోనిఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో, స్థానిక అంబేద్కర్ సెంటర్లో షేర్ ఎన్జీవోఅండ్ జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో చేపట్టినబాల్యవివాహాల అవగాహన రథాన్ని ఎంపీడీవో ఎస్సైవేరువేరుగా జెండాఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రాన్ని మహబూబాబాద్ జిల్లానుబాల్య వివాహాలు లేని జిల్లా,రాష్ట్రంగాతీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ పద్మ,మదనతుర్తి కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల కమ్యూనిటీమొబిలైజర్ చిత్తారిసోమన్న,ఉమామహే శ్వరి,హిమ బిందు, పవన్, బొల్లు మురళి,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సాగుచేస్తున్న ఊరచెరువును రైతులకే ఉండేలా న్యాయం చేయండి

- చెరువులో సాగుకు పట్టాలు పొందిన రైతులు
- ఎంపీ బలరాం నాయక్‌కి వినతిపత్రం అందజేసిన బాధిత రైతులు



నెల్లికుదురు ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్(సూర్య) గ్రామానికి నిరుపయోగంగా ఉన్న ఊర చెరువును రైతులసాగుకు ఉండేలా చర్యలు చేపట్టిన్యాయం చేయాలనిచెరువులో సాగుకు పట్టాలు పొందిన రైతులు అన్నారు. గురువారంమండలంలోని కాచికల్ గ్రామానికి విచ్చేసిన పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ని గ్రామ సర్పంచ్ ఇట్టే లీల దేవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కుమార్ బలరాం నాయక్‌ని శాల్వాతో సత్కరించారు. అనంతరం నిరుపయోగంగా ఉన్న ఊర చెరువులో సాగుచేస్తున్నబాధిత రైతులుఇటీవల హైకోర్టు నుండి వచ్చిన ఉత్తర్వులనుఅమలలకుండా నిరుపేద బాధిత రైతుల పక్షాననిలబడి న్యాయం చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం బాధిత రైతులుమాట్లాడుతూగతంలో 1987 సంవత్సరంలోసర్వేనెంబర్ 309 లో ఉన్న75 ఎకరాలభూమిలోఉన్నఊర చెరువు నీటి పారుదలతో ఎవరికి ఉపయోగం లేకపోవడంతో ఆ విషయం తెలుసుకున్న ప్రభుత్వం 200 మంది నిరుపేద రైతులకుచెరువుభూమిని పంచిఇవ్వడం జరిగిందని అన్నారు.అప్పటినుండి తాగు చేస్తున్న రైతులు ఇటీవల హైకోర్టుఇచ్చిన ఉత్తర్వులలోరైతులకు పంచి ఇచ్చిన భూమిని తిరిగి చెరువుగా మార్చాలని రావడంతోఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు తమకు సామాచారం అందించారనితెలిపారు.గత 38 సంవత్సరాలుగా సాగు చేస్తున్న రైతులజీవితాలు రోడ్డున పడేఅవకాశం ఉందని అన్నారు.హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో రైతులకుజీవనాధారం లేకుండా పోతారని,ఎలాగైనా రైతుల పక్షాన నిలబడిరైతులకు పనిచేసిన భూమిని రైతులకు ఉండేలాసహకరించాలని కోరారు. వారితో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెడల యాదవ రెడ్డి, జెడ్పిటిసిహెచ్ వెంకటేశ్వర్లు వినతి పత్రం ఇచ్చిన వారిలోగరపురం ఉప్పలయ్య,గట్టు సుధాకర్, చెవుల కుమారస్వామి, రాము,అశోక్ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ చేసిన పనులే తప్పు...

- విద్యుత్ దీపాలు కూడా మరమ్మతులు చేయని ప్రభుత్వం
- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్, ఏనుగుల రాకేష్ రెడ్డి



మరిపెడ,ఫిబ్రవరి 05,మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ మున్సిపాలిటీని బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసింది తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పనులు చేయలేదని మరిపెడ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. గురువారం మరిపెడ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో డోర్నకల్ మాజీ శాసనసభ్యులు రెడ్యా నాయక్ తో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేసి కష్టాలు తెచ్చుకున్నామని, మున్సిపల్ ఎన్నికల్లో తప్పిదం చేయకుండా బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే,ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఎరువులు సకాలంలో అందజేస్తూ ఇబ్బందులు లేకుండా చూసారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కోసం రైతులు బారులు తీరు తున్నారని చెప్పారు.మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి నీరు సరఫరా చేసి మహిళల ఇబ్బందులను తీర్చాలని గుర్తుచేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో నీటి సమస్య తీవ్రంగా ఉన్న పట్టించుకునేవారు లేకుండా పోయారని ఆరోపించారు.కేసీఆర్ పాయాంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను నేడు ప్రజలు గుర్తు చేసుకుంటూ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేస్తామని అంటున్నారని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి, ప్రజలను మోసం చేసి, మభ్యపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖచ్చితంగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎగరవేయడం ఖాయమని తెలిపారు. సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నామని, అనాధలను ఆదుకుంటున్నామని ప్రచారం చేశారని అభివృద్ధి ఎక్కడ జరిగింది, ఎవరిని ఆదుకున్నారని ప్రశ్నించాడు. కేసులు పెడతామని భయ భ్రాంతులకు కూడా చేస్తే ఇక్కడ భయపడే వారు ఎవరు లేరని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు, మాజీ హరినాయక్,మాజీ ఎంపీపీ వెంకన్న,జిల్లా నాయకులు తేజవత్ రవీందర్ నాయక్, వార్డు సభ్యులు బాలాజీ నాయక్,పట్టణ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గెలిపించండి వార్డులోని ప్రతి సమస్యను పరిష్కరిస్తా

– బానోత్ ఝాన్సీ వెంకన్న

మరిపెడ,ఫిబ్రవరి 05,మేజర్ న్యూస్(సూర్య): గెలిపిస్తే సమస్య పరిష్కరించే దిశగా పని చేస్తానని 8వ వార్డు స్వతంత్ర అభ్యర్థి బానోత్ ఝాన్సీ వెంకన్న అన్నారు.మున్సిపల్ నిధులతో పాటు అధికార పార్టీ విధులు తీసుకువస్తా ప్రజలందరి సహకారంతో 8వ వార్డుని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దానని ఫుట్ బాల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి అని ఆయన కోరారు. అధికారంలో ఉన్న లేకున్నా కూడా మీ సమస్యను నా సమస్యనుకొని ఎదురు ఉండి పోరాడాను అని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవి,మధు, మహిళలు ప్రజలు తదితరులు ఉన్నారు

# చిన్నారులకు ఆశీర్వచనాలు



ఐనవోలు, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ సూర్య, గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధి లోని ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు ఆర్మూర్ కుమార్ గారి మనవరాల్లు ఆకారపు శ్రీవిద్య – అభిజ్ఞ గార్ల సారీ ఫంక్షన్ గురువారం హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ నగర్ గ్రామ పెద్దలు పిట్ట నగేష్, అడుప మహేష్, భావండ్లపల్లి కిరణ్ కుమార్, ఓర్సు అంజయ్య, గుడి కమలాకర్ రెడ్డి, రాజు, తదితరులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

# విద్యావంతురాలైన తేజస్విని గెలిపించాలి

- అభివృద్ధికి బాటలు వేయండి
- డిఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షుడు



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 05మేజర్ న్యూస్): విద్యావంతులైన బిఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థి బానోతు తేజస్విని ని గెలిపించి, అభివృద్ధికి బాటలు వేయాలని డిఎస్ ఎఫ్ ఐ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ వివేక్ అన్నారు.గురువారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 20వవార్డులోని పత్తి పాక, వినాయక తండా,మంగళా కాలనీ లో మాజీ ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి తో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ కుమార్తె తేజస్విని గెలుపు కాంక్షిస్తూ,మున్సిపాలిటీ అభివృధి కావాలంటే శంకర్ నాయక్ గారి కూతురు తేజస్విని బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.గత రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి లేదని, బిఆర్ ఎస్ ప్రభుత్వ చేసిన అభివృద్ధే కనిపిస్తుందని అన్నారు.బిఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, డిఎస్ఎఫ్ఐ జాతీయ నాయకులు మాలోత్ శాంతి కుమార్, రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయికుమార్, కోశాధికారి సూర్య ప్రకాష్, శ్రీకాంత్,ఎర్ర దిలీప్, బానోత్ దేవేందర్,శివ వర్మ,రమేష్,కొప్పుల కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే మా జీవితం అంకితం

## - 25వ వార్డ్ అభ్యర్థి నాడేం సునీత శాంతి కుమార్





నర్సంపేట ఫిబ్రవరి 5,సూర్య (మేజర్ న్యూస్) : నర్సంపేట మున్సిపాలిటీ 25వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థిగా నాడెం సునీత శాంతి కుమార్ ఇంటింటికి తిరుగుతూ ఆత్మీయ పలకరింపుతో ప్రతి కుటుంబాన్ని కలుసుకుంటూ ప్రచారంలో పాల్గొన్నారు.వార్డులోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమై, వారి సమస్యలను శ్రద్ధగా వింటూ "ప్రజలకు తపన ప్రజాసేవకే మా జీవితం" అనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పేదల సంక్షేమ పథకాలు, ఇళ్ల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు, మహిళలు, రైతులు, యువతకు అండగా నిలిచిన పథకాలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చాయని ప్రతి ఇంటికీ వివరించారు.అభివృద్ధి అంటే మాటలు కాదు చేసి చూపించడమే అని నమ్మే నాయకురాలు నాడెం సునీత శాంతి కుమార్, రాబోయే రోజుల్లో కూడా 25వ వార్డును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటాం. అభివృద్ధి, సంక్షేమం, నమ్మకానికి గుర్తుగా కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నాడెం సునీత శాంతి కుమార్ ని గెలిపించండి.అని 25వ వార్డు అభివృద్ధికి మనమందరం కలిసి అడుగు వేయాలి అని నాడేం సునీత శాంతి కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చదువుకో

## - ఏసీపీ పి రవీందర్ రెడ్డి

## - శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ యాదండ్ల రాజు



నర్సంపేట ఫిబ్రవరి 5,సూర్య (మేజర్ న్యూస్) శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చదువుకో తెలంగాణ-మిషన్ టెన్త్ క్లాస్ క్లాస్ కార్యక్రమంలో భాగంగా నర్సంపేట పట్టణ కేంద్రంలో ఏసీపీ పున్నం రవీందర్ రెడ్డి సమక్షంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం గురువారు జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమం చేస్తున్నారు అని,ప్రతి విద్యార్థి బాగా చదివి ఈ ప్రోత్సాహకాన్ని అందుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ యాదండ్ల రాజు మాట్లాడుతూ పేదరికం కారణంగా ప్రతిభ కలిగిన ఏ విద్యార్థి కూడా చదువు మధ్యలో ఆపకూడదని, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుని ఉన్నత విద్య అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు చందర్,గాజు శివాజీ,మధుకర్,చరణ్,జకీర్ హుస్సేన్, విజయ్ రెడ్డి ,డి.ఓలు మరియు ఏజంట్స్ పాల్గొన్నారు.

# దొంగతనాలు ప్రమాదాలు నివారణ

## – ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్




ఆత్మకూరు ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ (సూర్య): గురువారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాల నివారణ నిమిత్తం దొంగతనాల నివారణ నిమిత్తం జాతీయ రహదారి 163 పత్తిపాక క్రాస్ వద్ద డమ్మి రక్షక్ వాహనం నమూనా ను ఏర్పాటు చేసినట్టు ఆత్మకూరు సిఐ ఒక ప్రకటనలో తెలిపారు. దీనివలన ప్రమాదాలను నివారించడానికి అధునాతనమైన మార్గంగా చెప్పుకోవచ్చు అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయంకోసం ప్రచారం



## - మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట ఫిబ్రవరి 5, సూర్య ( మేజర్ న్యూస్) : బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రచారంలో భాగంగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అపారమైన అనుభవం, అంకితభావంతో పనిచేసే పార్టీ సీనియర్ నాయకులు నల్లా మనోహర్ రెడ్డి 17వ వార్డులో పోటీ చేస్తున్నారు వారి యొక్క కారు గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను 26వ వార్డులో మండల శ్రీదేవి శ్రీనివాస్ పార్టీ కోసం, వార్డు ప్రజల కోసం సుదీర్ఘంగా సేవలు చేస్తున్నాడు గతంలో వారు ఓడిపోయి ఉన్నారు ఈసారి వారి యొక్క కారు గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను.అధికార పార్టీ ఎమ్మెల్యే మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటమి భయంతో రోడ్లపైన యాత్రలు చేస్తున్నాడు.రెండు సంవత్సరాలుగా మున్సిపాలిటీ అభివృద్ధిని పట్టించుకోని ఎమ్మెల్యే ఓట్లు రాగానే రోడ్లపైకి వచ్చారు.అంగడి మైదానంలో కూరగాయల మార్కెట్ను నేను ఎమ్మెల్యేగా నిర్మించిన. ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ కు నిధులు ఇచ్చి నేను పనులు ప్రారంభిస్తే,దానిని మధ్యలోనే ఆపిసేన అసమర్థులు అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేఅని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్, నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, క్లస్టర్ బాధ్యులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఆరోగ్యలక్ష్మి కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్



బచ్చన్నపేట ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామ అంగన్వాడి సెంటర్లో ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లులు ఆరోగ్యంగా ఉండాలని పలు సూచనలు చేశారు మంచి రుచికరమైన ఆహారము బలవర్ధకమైన ఆహారము అంగన్వాడీ నుంచి వచ్చే గుడ్లు పాలు తీసుకోవాలని పిల్లలకు కూడా సరైన సమయంలో ఆహారము గుడ్లు పాలు అందించాలని అంగన్వాడీ టీచర్ పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్ టీచర్ ఉషారాణి ,భోగ విజయ, ఏఎన్ఎం,ఆశా వర్కర్లు పిల్లల పాల్గొన్నారు.

# చేతి గుర్తుకు ఓటేద్దాం అవినీతిపరుల భరతం పడదాం

## - 29వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల సంధ్య సాంబయ్య గౌడ్



నర్సంపేట ఫిబ్రవరి 5,సూర్య (మేజర్ న్యూస్) నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 29వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వేముల సంధ్య సాంబయ్య గౌడ్ చేతి గుర్తుకు ఓటెయ్యండి అభివృద్ధిని కొనసాగించండి అంటూ ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించి ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా 29వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వందలాది మందితో ర్యాలీ నిర్వహించి ప్రతి ఒక్కరిని ఓటు అభ్యర్థించారు వందలాదిమంది ర్యాలీగా బయలుదేరి చేతి గుర్తుపై ఓటు వేయండి వేముల సంధ్య సాంబయ్య ను గెలిపించండి అంటూ నలుమూలలు పెక్కుటిల్లేల కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేస్తూ వందలాదిమంది ర్యాలీ నిర్వహించి సోనా బేకరి వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 29వ డివిజన్ ఎలక్షన్ ఇంచార్జ్ పెండ్యాల హరిప్రసాద్, దండెం రతన్ కుమార్ లు మాట్లాడుతూ అవినీతి మచ్చలేని వేముల సంధ్య సాంబయ్య చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని, అభివృద్ధి పనులను మరింత ముందుకు కొనసాగించాలని మీ ఓటు మీ వార్డు అభివృద్ధితో ముడిపడి ఉందని,అభివృద్ధిని కాంక్షిస్తూ అవినీతిపరులను తరిమికొట్టాలని ఈ సందర్భంగా ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందని ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రతి పథకం ప్రజలకు అందే విధంగా ప్రజాప్రతినిధులు మీకు అందుబాటులో ఉంటారని, భవిష్యత్తులో వేముల సంధ్య సాంబయ్య గౌడ్ ఎప్పుడు వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారని మన వార్డు అభివృద్ధిని కాంక్షిస్తూ మీ ఓటు వేయాలని ప్రజలను కోరారు. మన నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో మన వార్డు అభివృద్ధి మరింత ప్రగతి పథంలో ముందంజలో నిలుస్తుందని కావున వార్డు ప్రజలందరూ ఒకే తాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, డివిజన్ నాయకులు ,మహిళా డివిజన్ బాధ్యులు, పట్టణ విద్యార్థి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్...



కేసముద్రం,ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ (సూర్య): మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్ గురువారం కేసముద్రం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్ కేసముద్రంలో పోలింగ్ స్టేషన్ లు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం,మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.మున్సిపల్ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని క్షేత్రస్థాయి సిబ్బంది నుండి ప్రతి ఒక్కరూ ఎలక్షన్ రూల్స్ ను తప్పక పాటించాలని ఆయన సూచించారు. పోలింగ్ కేంద్రాలు, పంపిణీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు తదితర ప్రదేశాలలో సిబ్బందికి, ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలని,సూచించారు. పోలీస్,ఎక్సైజ్, రెవెన్యూ తదితర విభాగాల సిబ్బంది నిత్యం తనిఖీలు నిర్వహించా లని, ప్రశాంత వాతావ రణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రతి ఒక సంబంధిత సిబ్బంది కృషి చేయాలని కోరారు.ప్రచార సామాగ్రి మైక్, సభలు, వాహన అనుమతులు ముందస్తు గా తీసుకోవాలని ఎన్నికల నిబంధనలు పాటించే విధంగా అభ్యర్థులకు స్థానిక సిబ్బంది మున్సిపల్ కమిషనర్లు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇప్పటికే ఐదు మున్సిపల్ ఎన్నికలు జరిగే పరిధిలలో సిబ్బందిని నియమించడం జరిగిందని వారికి పలు దఫాలలో శిక్షణ తరగతులు సైతం నిర్వహించడం జరిగిందని ఎన్నికల పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్ తెలిపారు.



# దేవాదుల నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

## - మూడుచెక్కలపల్లి లింక్ మెయిన్ కెనాల్ నుండి నీటి విడుదల



నల్లబెల్లి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ సూర్య, దేవాదుల ప్రాజెక్టు ఎత్తిపోతల పథకంలో భాగంగా నల్లబెల్లి మండలంలోని చెరువులను నింపేందుకు గురువారం మూడు చెక్కలపల్లి లింక్ మెయిన్ కెనాల్ ద్వారా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రబీ సీజన్ పంటల కోసం నీటిని విడుదల చేస్తున్నట్లు , మొత్తం 5 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు.రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని అన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కుమారస్వామి, ఎస్ఈ స్వామి,మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఈఈలు నారాయణ,సుదర్శన్,డీఈ యశ్వంత్,ఏఈ ఝాన్సీ రాణి, అరుణ్, ఆదినారాయణ, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, మరియు జిల్లా మునేందర్, రమేష్, చరణ్, ప్రతాప్, ఇంద్రారెడ్డి, కృష్ణ, మదనచారి, మహేష్, సంపాత్ రెడ్డి, మోహన్, సమ్మయ్య నాయక్, రఘుపతిరావు, వెంకన్న, కుమార్, శేఖర్, ఖాదర్, రైతులు, పాల్గొన్నారు

# మండల స్థాయి క్రీడాకారులకు బహుమతుల ప్రదానం







తరిగొప్పుల, ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్ సందర్భంగా నిర్వహించిన కోకో, కబడ్డీ,వాలీబాల్, చెస్, కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచిన బాలుర, బాలికల విభాగం క్రీడాకారులకు బుధవారం బహుమతుల ప్రదానం చేశారు.ఈ ఎంపీడీవో బి లావణ్య మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించి ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించిందని, యువత క్రీడలను వినియోగించు కొని భవిష్యత్తు లో ఉన్నత స్థాయి కి ఎదగాలని తెలిపారు. కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ రామారావు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ,ఏఎస్ ఐ సంజీవ రావు,గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు సుమలత, శైలజ, కరాటే శిక్షకులు విక్రాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న భూ సర్వే



కేసముద్రం,ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని నారాయణపురం గ్రామంలో ప్రభుత్వ ఆదేశానుసారం 1827 ఎకరాలకు గాను 43 సర్వే నెంబర్లలో జీవో జారీ చేసిన నేపథ్యంలో గత నెల 27న గ్రామసభ నిర్వహించారు.అనంతరం గ్రామ సరిహద్దులను గుర్తించారు. గురువారంతో గ్రామ కంఠం సరిహద్దులు నిర్ణయించి తదుపరి ప్రభుత్వ స్థలాలు అనంతరం గ్రామంలోని ఆయా రైతులకు సంబంధించిన భూములను సర్వే చేయనున్నట్లు ఏడి నూర్ సింగ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఐ ఉర్దు, సర్వేయర్ శ్రవణ్, ఆర్ ఐ మజీద్, జీపీఓ బాలకృష్ణ , లైసెన్స్ సర్వేయర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.